


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 314 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి శనివారం 19 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda



# హైదరాబాద్‌లో భారీ వర్షం..

**ఉప్పల్-హబ్సిగూడ, మియాపూర్-గచ్చిబౌలి మార్గాల్లో నిలిచిన నీరు**

**పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఉప్పల్ – హబ్సిగూడ, మియాపూర్ – గచ్చిబౌలి మార్గాల్లో, వివిధ కూడళ్లలో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గచ్చిబౌలి బయోడైవర్సిటీ నుంచి ఐకియా మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైటెక్ సిటీ నుంచి కేపీహెచ్‌బీ మార్గంలో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కార్లు నీట మునిగాయి. మాదాపూర్ నెక్టార్ గార్డెన్ వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మలక్‌పేట, మూసారాంబాగ్ ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. నాలాల నుంచి మురుగు నీరు ఉప్పొంగుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో రాత్రి పది గంటల వరకు భారీ వర్షం



వివరాలు 2లో..



# రాసి పెట్టుకో..

# పదేళ్లు నేనే సీఎం..

- ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందన్న రేవంత్ రెడ్డి
- ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారన్న ముఖ్యమంత్రి
- పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శ
- కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**మరో పదేళ్లు నేనే సీఎం. ఇదేనామాట. చంద్రశేఖర్ రావు డెయిరీలో కాదు.. గుండెల మీద రాసుకో. నీ కొడుకు గుండెల మీద రాయి అని రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. 2034 వరకూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వమయినా పదేళ్ల పాటు అధికారంలో ఉందన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. 1995 నుంచి 2004 వరకూ

వివరాలు 2లో..



## టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా

- ఇటీవల అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియామకం
- టీడీపీ ప్రాథమిక సభ్యతం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా
- దివంగత సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో కొనసాగిన సీనియర్ నేత
- విజయనగరం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం
- కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు




**హైదరాబాద్ పెన్ పవర్:**టీడీపీకి కేంద్ర మాజీ మంత్రి, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు రాజీనా మా చేశారు.

వివరాలు 2లో..

## నిందలు వేయటం తప్ప సీఎం రేవంత్ చేసిందేమీ లేదు..



**హైదరాబాద్ పెన్ పవర్:**బనకచర్ల అంశంలో నిందలు వేయడం తప్ప సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి. గోదావరి జలాల వినియోగం గురించి రేవంత్ రెడ్డి ఏమైనా కార్యాచరణ రూపొందిం చారా ? అని ప్రశ్నించారు. బనకచర్ల అంశంపై ప్రధానమంత్రిని, జలశక్తి మంత్రి నీ స్వయంగా మూడు సార్లు కలిసి, తెలంగాణ వాదన వినాలని కోరినట్లు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ హక్కులను కాపాడే ప్రయత్నంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఢిల్లీకి ఇద్దరు ముఖ్యమం త్రులను జడ్జిమెంట్ ఇవ్వడం కోసం పిలవలే దని.. ఫెలిసిటేటర్ గా కేంద్రం పిలిచిందని గుర్తు చేశారు కిషన్ రెడ్డి. ఇద్దరు సీఎంలు కలిసి చేర్చుకునేలా కేంద్రం చర్యలు తీసుకుందని అన్నారు. శ్రీశైలం డ్యాం రిపేర్ చేయాలని,

వివరాలు 2లో..

## తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయింది

- తెలుగు రాష్ట్రాల సీఎంలతో కేంద్ర ప్రభుత్వ సమావేశాన్ని స్వాగతిస్తున్నామన్న నారాయణ
- తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడం లేదని వ్యాఖ్య
- బనకచర్లపై తొలుత మాట్లాడింది తానేనన్న నారాయణ



పెన్ పవర్ డెస్క్ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి సమ స్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావే శాన్ని

వివరాలు 2లో..

## హైదరాబాద్ పాతబస్తీలో బోనాల సంబరాలు.. పాల్గొన్న మంత్రి వివేక్ వెంటకస్వామి

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ పాతబస్తీలో బోనాల సంబరాలు ఘ నంగా మొదలయ్యాయి. కార్వన్ దర్బార్ మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. శుక్రవారం (జులై 18) మంత్రి వివేక్ తో పాటు కాలే యాదయ్య, స్పీగర్ గడ్డం ప్రసాద్ పాల్గొన్నారు.
దర్బార్ మైసమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.
పోతరాజుల వేశాలతో ఆట పాటలతో బోనాల సంబరాలు మొదలయ్యాయి.
మాజీ కార్పోరేటర్ మిత్ర కృష్ణ ఆధ్వర్యంలో



వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో వర్షం... అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

### పడవలో పరిస్థితిని సమీక్షించిన హైడ్రా కమిషనర్

- భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్న ముఖ్యమంత్రి
- ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించాలని ఆదేశం
- సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలన్న ముఖ్యమంత్రి
- నీట మునిగిన ప్రాంతాల్లో పడవల్లో స్థానికులను తరలించిన హైడ్రా

వివరాలు 2లో..



## నేను మంచివాడిని కాదు.. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం!

- బీఆర్ఎస్ వారిని వేధిస్తున్న వారికి కేటీఆర్ హెచ్చరిక
- వేధించే వారి పేరును రాసి పెట్టుకోవాలని పార్టీ నాయకులకు సూచన
- కేసీఆర్ చెప్పినా వినేది లేదన్న కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:**"బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను వేధిస్తున్న ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోండి. నేను మంచివాడిని కాను. మేం తిరిగి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ చెప్పినా వినేది లేదు. వేధించే ప్రతి ఒక్కరి పేరును మా నాయకులు రాసి పెట్టుకోవాలి. అందరి పేర్లను రాసి పెట్టుకొని అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఇటీవల మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన పార్టీ నాయకులను కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసీపీలు, డీసీపీలు, సీఐలు, ఎస్సైలు ఎవరైనా సరే, మన వారిని వేధిస్తున్న వారి పేర్లు రాసి ఉంచుకోవాలని కేటీఆర్ సూచించారు.

వివరాలు 2లో..



## అనుకున్న సమయం కంటే ముందే భారత సైన్యానికి ఏకే-203 తుపాకులు

- భారత అమ్ములపొదిలో అత్యాధునిక తుపాకులు
- భారత్, రష్యా సంయుక్త భాగస్వామ్యంలో ఏకే-203 తుపాకుల తయారీ
- 2032 నాటికి 6 లక్షల రైఫిల్స్ తయారీ
- 22 నెలల ముందే టార్గెట్ పూర్తయ్యే అవకాశం

వివరాలు 2లో..



## టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత



- కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఫిష్ వెంకట్
- రెండు కిడ్నీలు ఫెయిల్యూర్
- హైదరాబాదులో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స
- పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచిన నటుడు

వివరాలు 2లో..

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?



**హైదరాబాద్ పెన్ పవర్:**చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమం త్రులని.... ఇద్దరూ కూర్చొని ఇరు రాష్ట్రాల సమస్యలపై చర్చించుకుంటే తప్పేముందని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ది ఫామ్ హౌస్ పాలన అని.... రేవంత్ రెడ్డిది ప్రజాపాలన అని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసమే రేవంత్ రెడ్డి, మంత్రులు ఢిల్లీకి వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు, రేవంత్ ఢిల్లీలో ఏం మాట్లాడుకున్నారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా? కళ్లు దొబ్బాయా? అని ప్రశ్నించారు. బావబామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పట్ల బీఆర్ఎస్ నేతలకు బాధ్యత లేదని విమర్శించారు. మీరు ఫాంహౌస్ లోనే ఉంటున్నారని...

వివరాలు 2లో..

- చంద్రబాబు, రేవంత్ రెండు రాష్ట్రాలు ముఖ్యమంత్రులన్న జగ్గారెడ్డి
- ఇద్దరూ ఢిల్లీలో ఏం మాట్లాడారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా అని ప్రశ్న
- మమ్మల్ని కూడా ఫామ్ హౌస్ లో పడుకోమంటారా అని ఎద్దేవా

## ఎడిటర్ వ్యూ

# ప్లాన్ మార్చిన పవన్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ తనకు కేటాయించిన శాఖపై దృష్టి పెట్టిన పవన్ కల్యాణ్ ఇక పార్టీపై కూడా ఫోకస్ పెట్టాలని నిర్ణయించారు. పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ కల్యాణ్ అడుగులు ఇకపై ఉండనున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. అయితే వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే జనసేన శ్రేణులను సిద్ధం చేసేందుకు జనసేనాని సిద్ధమవుతున్నట్లు సిద్ధమవుతుంది. ఇప్పటివరకూ గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ లపై పూర్తి స్థాయి పట్టు సాధించిన పవన్ కల్యాణ్ ఇక పార్టీని కూడా బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

**షూటింగ్ లు కూడా పూర్తి కావడంతో...**

పవన్ కల్యాణ్ ఎన్నికలకు ముందు నుంచి అగ్రిమెంట్లు చేసుకున్న సినిమాల షూటింగ్ లు కూడా దాదాపుగా పూర్తి కావచ్చాయి. వచ్చే నెలలో సినిమాల నుంచి కూడా పవన్ ఫ్రీ అవుతారు. దీంతో ఆయన ఇక పార్టీపై దృష్టి పెట్టి అత్యధిక నియోజకవర్గాల్లో ఒంటరిగా బలం పెంచుకుందామని డిసైడ్ అయ్యారు. కూటమిలో ఉంటూనే పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి 175 నియోజకవర్గాల నుంచి 225 నియోజకవర్గాలకు పెరుగుతుండటంతో జనసేన పొత్తులో భాగంగా పోటీ చేసే స్థానాల సంఖ్య కూడా పెరుగుతుంది. కనీసం ఈసారి అరవై స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది.

**సెప్టంబరు నెల నుంచి...**

ఇందుకోసం సెప్టంబరు నెల నుంచి పార్టీ పై ఫోకస్ పెట్టాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం గెలిచిన 21 నియోజకవర్గాలతో పాటు మరో అరవై నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించకుండా సర్వే ద్వారా ఎంపిక చేసిన కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఇన్ ఛార్జులను నియమించి అక్కడ పార్టీని బలోపతేం చేసి, శ్రేణులతో తరచూ సమావేశాలు నిర్వహించాలని పార్టీ శక్తిని మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. జనసేన పార్టీని విస్తృతం చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీని అధికారంలోకి రానివ్వకుండా చేసేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు జనసేనాని.

**అరవై నియోజకవర్గాల్లో...**

అరవై నియోజకవర్గాల్లో ఇప్పటికే పవన్ కల్యాణ్ సర్వే చేయించినట్లు తెలిసింది. అందులో యాభై నియోజకవర్గాల్లో జనసేన బలంగా ఉన్నట్లు తేలింది. ఆ యాభై నియోజకవర్గాల్లో కొంచెం కష్టపడితే ఖచ్చితంగా గెలవవచ్చన్న భావనతో పవన్ కల్యాణ్ ఉన్నారు. అక్కడ సామాజికవర్గంతో పాటు యువత, అభిమానుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో పాటు టీడీపీ, బీజేపీ కలిస్తే తమ గెలుపు ఖాయమని నమ్ముతున్నా. అందుకే టీడీపీ తరహాలోనే వచ్చే సెప్టంబరు నెల నుంచి ఇంటింటికీ జనసేన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో యాభై నియోజకవర్గాలకు ముందుగానే ఇన్ ఛార్జులను నియమించాలని భావిస్తున్నారు. నమ్మకమైన, నీతినీజాయితీలున్న వారిని ఇన్ ఛార్జులుగా ఎంపిక చేయడంతో పాటు అక్కడ పర్యటించేందుకు కూడా పవన్ కల్యాణ్ ప్లాన్ చేసుకుంటున్నారని తెలిసింది.

## అనుకున్న సమయం కంటే ముందే భారత సైన్యానికి ఏకే-203 తుపాకులు

భారత సైన్యం అమ్ములపొదిలోకి అత్యాధునిక ఏకే-203 అస్సాల్ట్ రైఫిల్స్ చేరనున్నాయి. ఇవి సైనికుల పోరాట సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. భారత్, రష్యా సంయుక్తంగా ఉత్తరప్రదేశ్‌లోని అమేథీలోని కోర్వా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఇండో-రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఆర్ఆర్ పీఎల్) ద్వారా ఈ రైఫిల్స్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి.నిర్మాణం మరియు వ్యయం: భారతదేశం, రష్యా మధ్య సుమారు ?5,200 కోట్ల ఒప్పందంలో భాగంగా 6 లక్షలకు పైగా ఏకే-203 రైఫిల్స్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 1,18,000 రైఫిల్స్ భారత సైన్యానికి అందాయి. డిసెంబర్ 2025 నాటికి ఈ రైఫిల్స్ ఉత్పత్తిలో 100 శాతం స్వదేశీకరణ సాధించాలని భారత్ యోచిస్తోంది. వాస్తవానికి ఒప్పందం ప్రకారం 2032 నాటికి 6 లక్షల రైఫిళ్లను సైన్యానికి అందించాల్సి ఉంది. అయితే, అనుకున్న సమయానికి 22 నెలల ముందే రైఫిళ్లను సైన్యానికి అందించేందుకు ఐఆర్ఆర్ పీఎల్ కృషి చేస్తోంది.సామర్థ్యం మరియు లక్షణాలు: ఈ రైఫిల్స్ నిమిషానికి 700 రౌండ్ల వేగంతో కాల్పులు జరపగలవు. ఇవి 7.62 %ఇ% 39ఎంఎం క్యాలిబర్ కలిగి ఉంటాయి. వీటి బరువు కేవలం 3.8 కిలోగ్రాములు, ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఇన్సాస్ రైఫిల్స్ (4.15 కిలోగ్రాములు) కంటే తేలికైనవి. ప్రభావవంతమైన ఫైరింగ్ రేంజ్ 800 మీటర్ల వరకు ఉంటుంది. వీటిని 'షేర్' అని కూడా పిలుస్తారు.

ప్రాముఖ్యత: ఈ అత్యాధునిక రైఫిల్స్ భారత సైన్యం యొక్క ఫైర్‌పవర్‌ను పెంచి, సరిహద్దు భద్రతను బలోపేతం చేస్తాయి. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా దేశీయంగా ఈ రైఫిల్స్ ఉత్పత్తి కావడం భారతదేశ రక్షణ రంగంలో స్వయం సమృద్ధిని సూచిస్తుంది. ఈ రైఫిల్స్ భారత సైన్యానికి లభ్యం కావడంతో దేశ రక్షణ సామర్థ్యం మరింత పటిష్టమవుతుందని రక్షణ నిపుణులు పేర్కొంటున్నారు.

# హైదరాబాద్‌లో వర్షం... అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

## పడవలో పరిస్థితిని సమీక్షించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మరోవైపు, హైడ్రా కమిషనర్ రంగనాథ్ నీట మునిగిన ప్రాంతాల్లో పర్యటించారు. ప్యాట్నీ నాలా వద్ద నీట మునిగిన ప్రాంతంలో డీఆర్ఎఫ్ పడవ సాయంతో స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రంగనాథ్ స్వయంగా పడవలో వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.

**సాగర్‌కు భారీగా వరద నీరు**

హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షానికి హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 514 అడుగులు కాగా, ప్రస్తుతం 513 అడుగులకు చేరింది. భారీ వర్షానికి భాగ్యనగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. డీఆర్ఎఫ్, హైడ్రా, అగ్నిమాపక, ట్రాఫిక్ సిబ్బంది బోట్ల సాయంతో స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ కావడంతో ట్రాఫిక్ పోలీసులు వాటిని క్లియర్ చేస్తున్నారు.

నగరంలో ఈరోజు కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మారేడ్‌పల్లి పికెట్ ప్రాంతంలో 11.28 సెంటీమీటర్ల వర్షం, మారేడ్‌పల్లి, బాలానగర్, బండ్లగూడ, ముషీరాబాద్‌లో 11 సెంటీమీటర్లు, బోయినపల్లిలో 11.10, నాచారంలో 10.05, ఉప్పల్, మల్కాజ్‌గిరిలలో 10, ఓయూలో 8.95, జవహర్ నగర్‌లో 8, కూకట్‌పల్లిలో 7.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

## రాసి పెట్టుకో.. పదేళ్లు నేనే సీఎం..

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు, 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ అధికారంలో ఉందని, అలాగే 2024 నుంచి 2023 వరకూ బీఆర్ఎస్ కు ప్రజలు పట్టం కట్టారని, అలాగే ఇప్పుడు కూడా కాంగ్రెస్ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని చెప్పారు.

**పదేళ్ల కాలంలో...**

కేసీఆర్ తన పదేళ్ల కాలంలో తెలంగాణకు అన్యాయం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలను ఏపీకి దోచి పెట్టారన్న రేవంత్ రెడ్డి ఏపీ వాళ్లు నీళ్లు తీసుకెళుతున్నా పట్టీపట్టనట్లు వ్యవహరించిన కేసీఆర్ తన గురించి మాట్లాడమేంటని ప్రశ్నించారు. దమ్ముంటే గోదావరి, కృష్ణా నదులపై తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చ జరిపేందుకు అసెంబ్లీకి రావాలని కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఈ పాలమూరు బిడ్డ మరో పదేళు ముఖ్యమంత్రిగా ఉంటారని, ఫామ్ హౌస్ లో కూర్చుని తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కుమిలి కుమిలి ఏడవాలన్నారు. పదేళ్ల అధికారం ఇస్తే నీ ఇంట్లో వాళ్లకు కొలువులు ఇచ్చుకున్నావుకానీ, నిరుద్యోగ యువతను పట్టించుకోలేదని విమర్శించారు.

**హామీలు అమలు చేస్తాం...**

తాము అధికారంలోకి వచ్చిన యువతకు ఉద్యోగాలు ఇవ్వడం కోసం వరసగా నోటిఫికేషన్లు ఇస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిపది నెలల కాకముందు నుంచే పదవి నుంచి దిగిపోవాలంటూ లేస్తున్న వారికి ఒకే సమాధానం చెబుతున్నానని, తనను అడ్డుకునే కొద్దీ ఇంకాపైకిలేస్తానే తప్ప కిందపడనని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

శాపనార్థాలు పెడితే పదవులు ఊడవన్న సంగతి గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు పాలించమని తమకు అధికారం ఇచ్చారని, ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఇచ్చిన హామీలలో చాలా వరకూ పూర్తి చేశామని, ఇంకా మిగిలిపోయిన వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం..

- మొదటి పేజీ తరువాయి

కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నగర వాసులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

**కార్ల షోరూంలో చిక్కుకున్న సిబ్బంది**

భారీ వర్షంతో రసూల్‌పురలోని పైగా కాలనీ విమాన నగర్‌లో వరద బీభత్సం సృష్టించింది. ఓ కార్ల షోరూమ్‌లోకి 4 అడుగుల మేర వరద చేరింది. దీంతో అందులో పనిచేస్తున్న సుమారు 30 మంది ఉద్యోగులు వరదలో చిక్కుకుపోయారు. తమను రక్షించాలని పోలీసులు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూం సిబ్బంది సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన హైడ్రా వారిని వెనుక వైపు నుంచి రక్షించారు. చిన్న పడవలలో వారిని బయటకు తీసుకువచ్చారు.

## టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత

తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ హాస్యనటుడు, చిన్న విలన్ పాత్రలతో గుర్తింపు పొందిన ఫిష్ వెంకట్ (వెంకట్ రాజ్) అనారోగ్యంతో కన్నుమూశారు. నేడు (జులై 18) హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఫిష్ వెంకట్ వయసు 53 సంవత్సరాలు. గత కొంతకాలంగా ఆయన రెండు కిడ్నీలు పాడవడంతో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. డయాలసిస్ చేయించుకుంటూ చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి ఇటీవల విషమించడంతో వెంటిలేటర్‌పై ఉంచారు. అయినప్పటికీ, వైద్యుల ప్రయత్నాలు ఫలించలేదు.

ఫిష్ వెంకట్ తెలంగాణ యాసలో మాట్లాడే ప్రత్యేక శైలి, కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన ఆయన 2000వ దశకంలో 'ఖుషి'సినిమాతో తెలుగు సినీ రంగంలోకి అడుగుపెట్టారు. ఆది, బన్నీ, అదుర్స్, గబ్బర్ సింగ్, డీజే టిల్లు వంటి ఎన్నో చిత్రాల్లో ఆయన నటన ప్రేక్షకులను అలరించింది. కామెడీ పాత్రలతో పాటు, విలన్ పాత్రల్లోనూ తనదైన ముద్ర వేశారు. ఆయన కొంతకాలం కిందట నటించిన 'స్లమ్ డాగ్ హస్బెండ్', 'నరకాసుర', 'కాఫీ విత్ ఎ కిల్లర్' కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి.

గత తొమ్మిది నెలలుగా కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న ఫిష్ వెంకట్‌కు కిడ్నీ మార్పిడి అవసరమని వైద్యులు తెలిపారు. ఈ ఆపరేషన్‌కు సుమారు

రూ. 50 లక్షల ఖర్చు అవుతుందని, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం సహాయం కోరినట్లు ఆయన కుమార్తె స్రవంతి వెల్లడించారు. కొందరు ఆర్థిక సహాయం అందించినప్పటికీ, తగిన కిడ్నీ దాత కనిపించకపోవడం ప్రధాన సమస్యగా మారినట్టు వార్తలు వచ్చాయి.

ఫిష్ వెంకట్ భార్య సువర్ణ, కుమార్తె స్రవంతితో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. ఆయన మరణంతో తెలుగు సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పిస్తూ, సోషల్ మీడియా వేదికలపై సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## నేను మంచివాడిని కాదు.. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం!

- మొదటి పేజీ తరువాయి

పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దని అన్నారు.

ఈ నెల 15న మల్కాజ్‌గిరి ఆషాడ మాస బోనాల చెక్కుల పంపిణీ సందర్భంగా అల్వాల్‌లో కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య ఘర్షణ జరిగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరు కాగా, బీఆర్ఎస్ వారికి సీట్లు లేకుండా కాంగ్రెస్ వారే కూర్చోవడంతో గొడవ రాజుకుంది. ఇది తీవ్ర రూపం దాల్చి కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నేతలపై దాడి చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.

## నిందలు వేయటం తప్ప సీఎం రేవంత్ చేసిందేమీ లేదు..

- మొదటి పేజీ తరువాయి

టెలిమెట్రి వాడాలని ఇరు ఇరువురు చర్చించుకున్నట్లు చెపపారు. శాశ్వత పరిష్కారం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించిందని అన్నారు.

**అధికారంలో ఒక పాలసీ, ప్రతిపక్షంలో మరో పాలసీ:**

BRS నేతలది అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో పాలసీ అని విమర్శించారు కిషన్ రెడ్డి. BRS మాదిరిగా బీజేపీ పాలసీ మారదని చెపపారు. కేసీఆర్ అపరిచితుడిలా మాట్లాడతారని.. బేసిన్లు లేవు.. భేషజాలు లేవు అని కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని.. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా లోనే లోపం ఉందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సమస్య ఇది అని.. ఒక్కో బస్తాకు రూ.2 వేల 6 వందల సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎరువుల ఉత్పత్తి పెంచే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ముస్లీం రిజర్వేషన్లు అందని వారిని EBC కిందకు తెచ్చామని తెలిపారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. GHMC ఎన్నికల్లో 33 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేశారని.. కానీ ఇప్పుడు 32 శాతానికి బీసీ తగ్గిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేసే, కొంప ముంచే

రిజర్వేషన్లు ఇస్తుందని విమర్శించారు. ఈ విషయంలో బీసీ సంఘాల నేతలు ఆలోచన చేయాలని సూచించారు. రాజకీయ, ఓటు బ్యాంక్ ముసుగులో

బీసీలను అన్యాయం చేస్తున్నారని.. నిజమైన బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇక మహారాష్ట్రలో తెలంగాణ గ్రామాలను విలీనం చేయాలంటే పార్లమెంట్ లో చట్టం చేయాల్సి ఉంటుందన్నారు. ఇక్కడ ప్రజలు.. అక్కడ ప్రజలు ఒప్పుకుంటే పార్లమెంట్ లో చట్టం చేస్తామని తెలిపారు.

## టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా

- మొదటి పేజీ తరువాయి

ఇటీవలే కేంద్రప్రభుత్వం ఆయన ను గోవా గవర్నర్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన టీడీపీ ప్రాథమిక సభ్యత్వం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా చేశారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో పనిచేసేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీలో ఎన్నో అవకాశాలు అందుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇన్ని అవకాశాలు కల్పించిన పార్టీకి, సీఎం చంద్రబాబుకు అశోక్ గజపతిరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇటీవలే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తనకు గోవా గవర్నర్‌గా అవకాశం కల్పించిన నేపథ్యంలో పార్టీకి పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే గోవా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించవలసిందిగా ఆయన టీడీపీ అధిష్ఠానాన్ని కోరారు. ఈ మేరకు రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు పంపించారు.

**ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం**

అశోక్ గజపతి రాజు టీడీపీలో సీనియర్ నేత. విజయనగరం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీగా ఒకసారి గెలుపొందారు. అశోక్ గజపతి రాజు తన తండ్రి పీవీజీ రాజు బాటలోనే రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. అశోక్ గజపతి రాజు తొలిసారిగా 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా ఏపీ శాసనసభకు ఎన్నికయ్యారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి అశోక్ గజపతి రాజు పార్టీలో కొనసాగుతున్నారు.

1983లో టీడీపీ నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు రెండవసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో కూడా విజయనగరం నుంచి విజయం సాధించారు. అయితే, 2004లో అశోక్ గజపతిరాజు ఓటమి పాలయ్యారు. కానీ, 2009లో తిరిగి అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా కూడా పనిచేశారు.

**కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు**

2014లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన అశోక్ గజపతి రాజు ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాణ శాఖ మంత్రిగా చేశారు. 2018లో ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వచ్చేవరకు ఆయన కేంద్ర మంత్రిగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మరోసారి బరిలో నిలిచిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అదే సమయంలో విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు బరిలోకి దిగి ఓడిపోయారు. అయితే, 2024 ఎన్నికల్లో విజయనగరం నుంచి బరిలో దిగిన అదితి గజపతిరాజు విజయం సాధించారు.

## హైదరాబాద్ పాతబస్తీలో బోనాల సంబరాలు.. పాల్గొన్న మంత్రి వివేక్ వెంటకస్వామి

- మొదటి పేజీ తరువాయి

జరిగిన కార్వాన్ మైసమ్మ బోనాలకు హాజరైన మంత్రి వివేక్.. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పట్టు వస్త్రాలతో పాటు వడిబియ్యాన్ని సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.

పట్టువస్త్రాలు, వడిబియ్యం సమర్పించిన సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు మంత్రి వివేక్. వర్షాలు సమృద్ధిగా కురవాలని మొక్కుకున్నట్లు చెప్పారు. మంత్రి వివేక్ తోపాటు ఎమ్మెల్యే కాలె యాదయ్య, స్పీకర్ గడ్డం ప్రసాద్ అమ్మవారికి పట్టు వస్త్రాలు, వడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయింది

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతి స్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. నదుల్లో రెండు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయిందని... ఇప్పుడు తెలంగాణలో ఎలాంటి సెంటిమెంట్లు లేవని అన్నారు.

రేవంత్ రెడ్డి ప్రజలచేత ఎన్నుకోబడిన నేత అని... నామినేట్ చేయబడిన వ్యక్తి కాదని నారాయణ చెప్పారు. పొట్టివాడు గట్టివాడు అని కితాబునిచ్చారు. తెలంగాణకు రేవంత్ ఎలాంటి అన్యాయం చేయలేదని అన్నారు. రేవంత్ ను విమర్శిస్తూ రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదని చెప్పారు. నీళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం... తల్లిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం వంటిదేనని అన్నారు.బనకచర్లపై తొలుత మాట్లాడింది తానేనని నారాయణ చెప్పారు. ఈ ప్రాజెక్టు గురించి చంద్రబాబు కొంచెం అతిగా మాట్లాడారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే బనకచర్లను తెరపైకి తెచ్చారని అన్నారు. తొలుత పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారు. బనకచర్ల ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదని అన్నారు. ఇది రూ. 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని... రూ. 2 లక్షల కోట్లు అవుతుందని చెప్పారు. రెండు రాష్ట్రాలు వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని హితవు పలికారు.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?

- మొదటి పేజీ తరువాయి

మమ్మల్ని కూడా ఫాంహౌస్ లోనే పడుకోమంటారా? అని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని జగ్గారెడ్డి అన్నారు. పదేళ్లు రాజభోగం అనుభవించి పదవి పోయేసరికి షాక్ లో ఉన్నారని అన్నారు. కేటీఆర్ కు పదవి లేదనే బాధ ఓవైపు, చెల్లెలి స్ట్రోక్ మరోవైపు ఉందని చెప్పారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయం... ఎంఈఓ జె ప్రసాద్ రావు

## ముఖ్యఅతిథిగా సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి







**సి ఎస్ పురం , పెన్ పవర్ జూలై 18**

మండల పరిధిలోని ఉప్పలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు జే ఎస్ ఆనంద బాబు, డి.పున్నమ్మ, కమ్మనేతి వెంకటేశ్వర్లు, ఎల్.అంథోనీ, ఖాజా రహంతుల్లా, ఎమ్.రామయ్య గార్లకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్ అధ్యక్షతన ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ జె.ప్రసాదరావు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేసిన కాలంలో విద్యారంగంలో వారి చూపిన సేవలు అభినందనీయమని అన్నారు విద్యార్థులలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశారని వారి సేవలు మరువలేనివని ప్రామాణిక విద్యాబోధనతో పాటు మానవీయ విలువలు బోధించడం వీరి విశేషత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సి యస్ పురం సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకట రెడ్డి మాట్లాడుతూ బదిలీ పై వెళుతున్న ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారని కొనియాడారు. పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ మౌలాలి రెడ్డి, గ్రామ పెద్దలు పులి రాజశేఖర్, ఆచారి మరియు పాఠశాల ఉపాధ్యాయులు వై.శ్రీనివాసులు,వహీద్, జ్యోష్న లు పాల్గొన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, సన్మాన పత్రాలు అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు హాజరై తమ అభిమాన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ –"ఈ గురువుల బోధన వల్లే మేము జీవితంలో మంచి మార్గంలో అడుగుపెట్టగలిగామని హర్షం వ్యక్తం చేశారు.సన్మాన కార్యక్రమం ముగింపులో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు భావోద్వేగంతో మాట్లాడుతూ – "ఈ పాఠశాలలో గడిపిన కాలం తమకు స్మరణీయమని మేము ఎప్పటికీ మర్చిపోలేమని విద్యార్థుల అభివృద్ధి కోసం చేసిన ప్రతి క్షణం మా జీవితానికి మకుటాయమానంగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమం ఓస్ఫూర్తిదా యకమైన వేడుకగా నిలిచింది. చివరగా అందరూ కలిసి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరివేముల ప్రధానోపాధ్యాయులు ఒంగోలు వెంకటేశ్వర్లు, మండలంలోని ఉపాధ్యాయులు తోట శ్రీనివాసులు, డి సుబ్బరాయుడు, జి రామక్రిష్ణ, షేక్ హమ్మద్, సి హెచ్ చంద్ర శేఖర్, పి అరుణ, బత్తుల రవీంద్ర, యన్ గాంధీ, యన్ వి నారాయణ, జి శ్రీహరి, యం ప్రసాద్, సి హెచ్ సునీతా దేవి, ఎలిజబెత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకులు మార్తాల సుబ్బారెడ్డికి నివాళులు

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జులై 18**

గిద్దలూరు మండలం, తాళ్ళపల్లె గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి తండ్రి మార్తాల సుబ్బారెడ్డి (78) ఆనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున స్వర్గస్థులయ్యారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.. వారితో పాటు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, బిజ్జం రవీంద్రా రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, మండలం నాయకులు పాల్గోని నివాళులు అర్పించారు.

# ఉప్పలపాటికి ఘనంగా సత్కరించిన ఉమ్మడిశెట్టి శ్రీను



**పామూరు, పెన్ పవర్, జూలై 18**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో శుక్రవారం పామూరు మండల సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబును భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో మండల సింగల్ విండో చైర్మన్ గా ఎన్నికైన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ, మండల తెలుగు యువత అధ్యక్షులు, గ్రామపంచాయతీ 8వ వార్డు మెంబర్ ఉప్పలపాటి హరిబాబు ను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను మరియు మండల బిజెపి నాయకులతో కలిసి హరిబాబు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి, పులమవేసి సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ హరిబాబు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కొప్పరపు సుబ్బారావు, కొత్తూరి హరిగోపాల్, పెరమన విజయ్ కుమార్ చారి, ద్రోనాదుల చరణ్, బొంతల హజరత్, పాడే అరవింద్, దేవిశెట్టి పవన్, చామల శ్రీనివాసరెడ్డి, సింగరాజు శివకృష్ణ తదితరులు ఉన్నారు.

# నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరం

### మండల బిజెపి నాయకులు స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జులై 18**

కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వం భారతదేశానికి ఎంతో అవసరమని బిజెపి నాయకులు స్పష్టం చేశారు నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరిపాలన సందర్భంగా స్థానిక 16వ వార్డులో బిజెపి నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆ వార్డులోని ఇంటింటికి వెళ్లి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, అందుకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుపాటి లక్ష్మణ, సయ్యద్ ఖాదర్ భాష, ఎన్ నాగేశ్వరరావు తోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 21 నఉచిత నేత్ర వైద్య శిబిరం

### విశ్రాంత ఉద్యోగుల భవనం లో రవీంద్రనాధ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 18**

విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈనెల 21న ఉచిత నేత్ర శిబిరమును శాంతిరామ్ మల్టిస్పెషలిటి వైద్యశాల సౌజన్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఆసంఘం అధ్యక్షులు గోటికె రవీంద్రనాధ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఉద్యోగులు మరియు పెన్షన్ దారులు వారి తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో సద్వినియోగం చేసుకోవలసిందిగా రవీంద్రనాథ్ రెడ్డి కోరారు వైద్యం కోసం వచ్చే పెన్షనర్స్ ఈ ఎచ్ ఎస్ కార్డు , ఆధార్ కార్డు లతో తప్పని సరిగా రావాలన్నారు.



# సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదు...

## మున్సిపల్ కార్మికులు ఒంగోలు...



**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జూలై 18**

మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచేంతవరకు అలాగే పారిశుధ్య కార్మికుల సంక్షేమ పథకాల జీవో, సమ్మె కాలపు ఒప్పందల జీవో ఇచ్చేంత వరకు ఒంగోలు నగరంలో సమ్మె కొనసాగుతుందని కొర్నెపాటి శ్రీనివాసరావు అన్నారు. ఒంగోలు మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన సమ్మెలో భాగంగా శుక్రవారం నాడు మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు మానవహారం నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర ఉపాధ్యక్షులు యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజలకు సేవ చేస్తూ తమ ఆయుష్ ని కాద లెక్కచేయకుండా పనిచేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. గత ఏడు సంవత్సరాల నుంచి. జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు 21 వేల జీతము స్కిల్ కి 24 వేల జీతం ఇవ్వాలని గత సమ్మెలో ఒప్పందం చేసుకున్న సమ్మె కాలపు ఒప్పందాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పిల్లలకు ఉద్యోగాలు, కోవిడ్ కార్మికులు ఆప్కాసులో తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం చర్చలకు పిలవాలని తెలిపారు. సమ్మెను పరిష్కారం చేయకుంటే నగరాలు కంపుకొడతాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి నరసింహ, టీ విజయమ్మ, జాలయ్య, శంకరు, శివమ్మ, శ్రీదేవి, ఆర్ శ్రీనివాసరావు, కే వెంకటేశ్వర్లు, కే మోహన్ రావు,భారతి వంశి, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే సామ్రాజ్యం, బి బాబు, ఎం బాబు, జేమ్స్, అనిత, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొమరోలు లోని ఇస్లాం పేటలో సాగుతున్న పందుల సంచారం

## రాత్రింబవళ్లు యదేచ్చగా సంచరిస్తున్న వరహాలు

## అసహ్యానికి, ఆందోళనకు గురవుతూ ఇబ్బందులు పడుతున్న ముస్లింలు

**కొమరోలు పెన్ పవర్ జూలై 18**

కొమరోలు లోని ఇస్లాంపేటలో పందుల సంచారం రాత్రింబవళ్లు యదేచ్ఛగా సాగుతున్నది. దీనితో ముస్లింలు అసహ్యానికి, ఆందోళనకు గురవుతున్నారు. గత కొన్ని రోజులుగా ఇస్లాంపేటలోని పలు వీధులలో పందుల సంచారం అధికంగా ఉంటున్నది. సినిమా హాలు పరిసర ప్రాంతాలలో పందుల పెంపకం సాగుతున్నట్లుగా పలువురు చెబుతున్నారు. వాటిని ఊరి బయటకు తరలించి పెంచుకోవలసిన పెంపకం దారులు పందులను యదేచ్ఛగా వదిలివేయడంతో అవి ఇస్లాంపేటలోని పలు వీధులు, సినిమా హాలు వెనుక వీధులు, గుట్ట కింది వీధులలో సంచరిస్తున్నాయి . దీనితో పందులు ఇళ్ల పరిసరాలలో, మురికి కాలువలు,





చెత్తాచెదారం గల ప్రాంతాలలో సంచరిస్తున్నాయి. అప్పుడప్పుడు ఇండ్ల ప్రాంగణాలలో కూడా సంచరిస్తున్నందువల్ల ముస్లింలు తీవ్ర అసహ్యానికి, ఇబ్బందుల గురవుతున్నారు. అప్పుడప్పుడు చిన్నారులపై దాడులు కూడా చేస్తున్నాయని పలువురు చెబుతున్నారు. అంతేకాక మెదడు వాపు వ్యాధి తదితర ప్రాణాంతకమైన వ్యాధులు దోమల, పందుల సంచారంతో సంభవిస్తాయని భావిస్తున్న ముస్లింలు తమ చిన్నారులకు ఎలాంటి ప్రాణాంతకమైన వ్యాధులు సంభవిస్తాయోనని తీవ్రభయాందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇటీవల కురుస్తున్న వర్షాలకు నేల చమ్మగా మారడంతో దోమల బెడద కూడా అధికంగా ఉంటున్నది. పందులను కుట్టిన దోమలు చిన్నారులకు కుట్టి, వారి ఆరోగ్యాలకు హాని కలిగిస్తాయని పలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున పట్టణంలో సాగుతున్న పందుల పెంపకాన్ని పట్టణం వెలుపలికి తరలించేందుకు చర్యలు తీసుకొని తమకు అసహ్యం నుంచి, భయాందోళన నుంచి కాపాడవలసిందిగా గ్రామపంచాయతీ అధికారులకు సిబ్బందికి ఇస్లాంపేట ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**పొదిలి, పెన్‌పవర్, జూలై 18**

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు కోరారు శుక్రవారం నాడు మండలంలోని ఉప్పలపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన సూచించారు అలాగే విద్యార్థుల పట్ల వారి తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు, ఆశయాలు సఫలం చేసే విధంగా విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఆ దశలో ఎటువంటి తప్పులు చేసినా, బంగారు భవిష్యత్తును కోల్పోవాల్సి వస్తుందని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన, ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు ఉగ్రను కలిసిన జాతీయ వాసవి సత్ర సముదాయాలు అధ్యక్షులు దేవకి



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 18

కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని జాతీయ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, జనసేన నాయకులు దేవకి వెంకటేశ్వర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు. జనసేన పార్టీలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు చేరికపై అత్యధిక ఆర్యవైశ్యులలో ఆనందోత్సవాలు నెలకొన్నాయి. అలాగే కనిగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీకి పూర్తిస్థాయిలో బలపడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమరావతిలో పొట్టిశ్రీరాముల కాంస్య విగ్రహనిర్మాణానికి స్థల కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైశ్యులు

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఆర్యవైశ్యులు.

## పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు.







**గుడ్లూరు, పెన్ పవర్, జులై 18:**

కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం మరియు 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు కావలసిన సుమారు ఆరు ఎకరాల భూమిని మన రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు కూటమి ప్రభుత్వం అధికారికంగా అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్ట్ కు కేటాయించడం జరిగిందని, సోమవారం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ మంత్రి పొంగూరు నారాయణ ట్రస్ట్ అధ్యక్షులు దుండి రాకేష్ కు భూమి పత్రాలను అందించడం జరిగిందని తెలుపుతూ గుడ్లూరు ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇది చాలా సంతోషించదగిన విషయమని, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ గుడ్లూరు మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరా మాల్యాద్రి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆ మహనీయులుకు పూలమాలలు వేసి, ఘన నివాళులను శుక్రవారం అర్పించారు. 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా త్వరగా ఈ విగ్రహ నిర్మాణం కూడా పూర్తి జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామస్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరా మాల్యాద్రి, ఉపాధ్యక్షులు ఎయిర్టెల్ చిన్న, గుడ్లూరు మండల బిజెపి అధ్యక్షులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు , మాజీ మండల టీడీపీ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, క్లస్టర్ ఇన్చార్జి పువ్వాడి వేణుగోపాల్, మాజీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు చిత్తారి మల్లికార్జున, గుడ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, సర్పంచ్ పాలకీర్తి శంకర్, జన సైనికుడు సన్నిశెట్టి గిరిబాబు మరియు కూటమి పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపట్నం మండలం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో అడ్మిషన్లు కలవు




**(పెన్ పవర్, టంగుటూరు)**

ప్రకాశం జిల్లా కొత్తపట్నం లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్, బాలుర1 హాస్టల్ నందు వేరువేరుగా ప్రభుత్వ భవనాలు కార్పొరేట్ స్థాయిలో రూపురేఖలు దిద్దుకున్నాయి. ఈ వసతి గృహములలో 3వ తరగతి నుండి10వ తరగతి వరకు అన్ని కులాల వారికి అడ్మిషన్లు కలవు, విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక విలువలతో కూడినటువంటి మెనూ, సన్నబియ్యము ప్రతిరోజు ఇవ్వబడును. నిరంతరము వార్డెన్, సిబ్బంది సంరక్షణ, ఆరోగ్యం దృశ్య డాక్టర్ల పర్యవేక్షణ, ప్రతిరోజు టూటరలతో స్టడీ అవర్స్, యోగా క్లాసులు కలవు. కావున విద్యార్థినీ విద్యార్థులు ఈ వసతి గృహ సౌకర్యాలను వినియోగించు కోవాలని వార్డెన్.అరుణ కుమారి గారు తెలిపినారు.

# మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పెద్ద మస్తాన్





**పెన్ పవర్ తర్లుపాడు జులై 18**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్రకార్యదర్శి గా తర్లుపాడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు,కేతగుడిపి సర్పంచ్ పెద్ద మస్తాన్ ను ఆ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ద మస్తాన్ మాజీ శాసనసభ్యులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు,మాజీ శాసనసభ్యులు,జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డిని,సీనియర్ రాజకీయ నాయకులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కేపి కొండారెడ్డి కలసి ఘనంగా సన్మానించారు...ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి,పార్లమెంట్ పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి,జిల్లా పార్టీ ఇన్చార్జి కారుమూరి నాగేశ్వర రావు కి పెద్ద మస్తాన్ ధన్య వాదములు తెలిపారు.పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పెద్ద మస్తాన్ కు వారు సూచించారుడకార్యక్రమంలో ఎంపీపీ రామసుబ్బారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ లు,ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచ్ లు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# ఖరీఫ్ పంటల సాగుపై శిక్షణా కార్యక్రమం



**కొనకనమిట్ల పెన్ పవర్ జూలై 18**

ఖరీఫ్ సీజన్లో పంటల సాగుపై మేలైన యాజమాన్య పద్ధతులపై జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం సిద్దవరం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కె. ప్రకాష్ రావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలు విత్తనాల సరఫరా సహాయక కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు.రైతులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.జిల్లా వనరుల కేంద్రానికి చెందిన వ్యవసాయ అధికారి ఎ.శైలజ మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగించడం ఎంతో అవసరమని తెలిపారు. వరి, కంది, మినుము, మిరప వంటి పంటలలో విత్తనం వేసే దశ నుంచి పంట కోత వరకూ పాటించవలసిన మేలైన సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించి జీవన ఎరువుల ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎ.ఇ.ఒ విక్రమ్, వి.ఎ.ఎ. చిన్నబాబు,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేసిన ఉపాధ్యాయురాలు లక్ష్మీ శ్రీదేవి

## దాత లక్ష్మీశ్రీదేవికి ఘన సన్మానం చేసిన పాఠశాల బృందం.





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 18:**

పిగిలి మనోహరం, లక్ష్మీ శ్రీదేవి దంపతులు పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రతి యేటా ఏదో ఒక సందర్భంలో తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూ ఉంటారు. శుక్రవారం నాడు కూడా పేద విద్యార్థులకు పలకలు, రాత పుస్తకాలతో పాటు మరికొంత విద్యా సామగ్రిని చేవూరు ఎంపీపీఎస్ పాఠశాల నందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న లక్ష్మీ శ్రీదేవి పంపిణీ చేసి తన ఉదారస్వభావాన్ని మరోమారు చాటుకున్నారు. వివరాలలోనికి వెళితే తెట్టు గ్రామంలోని యానాది కాలనీలో ఉన్న ఎం.పీ.పీ.ఎస్ పాఠశాల పేద విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తిరుపతిస్వామి ఆధ్వర్యంలో విద్యా సామగ్రిని తన పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయురాలు లక్ష్మీ శ్రీదేవి బహుకరించారు. పాఠశాలలో చదువుతున్న మొత్తం 25 మంది విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధిని ఆకాంక్షిస్తూ పలకలు, రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బలపాలు, స్వీట్స్, బిస్కెట్స్ వంటివి విద్యార్థిని, విద్యార్థులకు ఆమె తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆమె పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. తదనంతరం దాత ఎస్.ఎల్. శ్రీదేవి టీచర్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.తిరుపతిస్వామి, సహోపాధ్యాయులు కె.హరి నారాయణ మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ పద్మలు శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వీరితో పాటు పాఠశాల విద్యార్థులు కూడా విద్యా సామగ్రి దాత టీచర్ లక్ష్మి శ్రీదేవికి శుభాకాంక్షలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు ఉపాధ్యాయులు మనోహరం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో చంద్రబాబు అరాచక పాలన

## మండిపడ్డ మాజీ మంత్రి సురేష్



**పొదిలి, పెన్ పవర్, జూలై 18**

రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందని మాజీ మంత్రి, కొండేపి నియోజకవర్గ వైసిపి ఇన్ చార్జీ ఆదిమూలపు సురేష్ తీవ్రంగా విమర్శించారు శుక్రవారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామంలో బాబు షూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు ప్రస్తుతం రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ఆదాయంతో తమ జేబులు నింపుకొనే పనిలో ఉందని, అందువల్లనే రాష్ట్రంలో మద్యాన్ని ఏరులుగా పారిస్తూ, ఆంధ్ర రాష్ట్రాన్ని మద్యాంధ్రగా మార్చి వేసిందంటూ ఆయన విమర్శలు గుప్పించారు ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు చేసిన చంద్రబాబు, వాటిన అడిగితే నాలుకలు కోస్తానని అనడం దుర్మార్గమైనందని ఆయన ఆక్షేపించారు రైతులకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతుంటే, చంద్రబాబు ప్రభుత్వం ఆ ఊసే పట్టించుకోవడం లేదంటూ సురేష్ మండిపడ్డారు చంద్రబాబు రాష్ట్రంలో సాగిస్తున్న అరాచకపు పాలనకు పోలీసులు కూడా వత్తాసు పలకడం మంచి పద్ధతి కాదని సురేష్ అన్నారు చంద్రబాబు మాయమాటలను నమ్మిన ప్రజలు అధికారమప్పగించారని, ప్రస్తుతం చంద్రబాబు పాలన చూసి, బాధపడుతున్నారని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి, మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి చంద్రబాబు పాలన అన్ని విధాల అవసరం

## తెలుగుదేశం నాయకులు స్పష్టం







**పొదిలి, పెన్ పవర్, జూలై 18**

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాల ఎంతో అవసరం అని తెలుగుదేశం నాయకులు డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా, డాక్టర్ స్వర్ణ గీత లు స్పష్టం చేశారు శుక్రవారం నాడు పొదిలిలోని వివిధ ప్రాంతాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇమాంస, స్వర్ణ గీత లు ఆయా వార్డుల్లోని ఇంటింటికి తిరిగి, రాష్ట్రంలోని తెలుగు దేశ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ ఇమాంస, డాక్టర్ స్వర్ణ గీత లు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళుతున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు చంద్రబాబు ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు చురుగ్గా అమలు జరుగుతున్నాయని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో దేశం నాయకులు చౌదరి, షేక్ బాషా, సుబ్బయ్య, పమిడి సురేష్, సుభాని, కంచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని అస్తవ్యస్తం చేసిన కూటమి ప్రభుత్వం...

## మీడియా సమావేశంలో వైసిపి నాయకులు...



**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జూలై 18**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజియన్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. ఒంగోలు వచ్చిన ఆయన స్తానిక పార్టీ కార్యాలయం నందు జరిగిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు,గడిచిన ఏడాదిలో 250 మంది రైతులు బలవన్మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అమ్మబోతే అడవి...ప్రజలు కొనబోతే కొరివి ... అన్నట్లుగా రాష్ట్రంలో పరిస్థితి ఉందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు గగ్గోలు పెడుతున్నారు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మార్క్ ఫెడ్ ద్వారా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేశారు అని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతుల పాలిట శాపంగా మారాడు అని విమర్శించారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా...లేదా ...అని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు నాయుడు,లోకేష్ ఇప్పుడు వాటిని ఎందుకు పెడుతున్నారు అని అన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి బత్తుల బ్రహ్మానంద రెడ్డి,ఒంగోలు ఆసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబు, సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్,రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్డుదారులకు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి – డీటీ భూపతి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 18**

మండలంలోని రేషన్ డీలర్లతో సమీక్ష మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని మండల తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్ అధ్యక్షతన సివిల్ సప్లై డిపార్ట్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ (డి.టి) భూపతి నిర్వహించారు. ఈ సమావేశంలో డీలర్లకు పంపిణీ విధానంపై మార్గదర్శకాలు ఇచ్చారు. బియ్యం, చక్కెర, నిత్యావసర సరుకుల పంపిణీ గురించి వివరాలు తెలియజేశారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే అధికారులను సంప్రదించాలని డీలర్లకు సూచించారు.అధికారుల వద్దకు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, సకాలంలో పంపిణీ పూర్తి చేయాలని డీటీ ఆదేశించారు. సమావేశంలో రేషన్ డీలర్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకట రెడ్డికి ముస్లిం సోదరుల సన్మానం





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 18**

సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన చెరుకుపల్లి వెంకటరెడ్డిని మండలంలోని ఉప్పలపాడు గ్రామంనకు చెందిన ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. వెంకట రెడ్డి మరియు కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు మతసామరస్యానికి నిదర్శనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ముస్లిం పెద్దలు వెంకటరెడ్డి నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ఒకరికొకరు ఐక్యంగా మెలగాలి అనే స్ఫూర్తితో ముస్లిం సోదరులు చూపిన ఆత్మీయత అందరినీ ఆకట్టుకుంది ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరినీ కలుపుకుంటూ ముందుకెళ్లానని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెట్టిరెడ్డి సుబ్బారెడ్డికి నివాళులు అర్పించిన అన్నా రాంబాబు

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 18**

మార్కాపురం మండలం కోళ్లబీమునిపాడు గ్రామ సర్పంచ్ చెట్టిరెడ్డి సుబ్బారెడ్డి మృతిచెందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు సుబ్బారెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకి అండగా ఉంటామని తెలిపారు.



# గ్రామ పంచాయితీలను సందర్శించిన జడ్పి సి ఈ ఓ చిరంజీవి







**పొన్నలూరు పెన్ పవర్ జులై 18**

పొన్నలూరు మండలం లో ఇంటి ఇంటి నుండి చెత్త సేకరణలో భాగంగా పొన్నలూరు గ్రామపంచాయతీని, సింగారబొట్లపాలెం గ్రామ పంచాయతీనీ జడ్పి సి ఈ ఓ చిరంజీవి శుక్రవారం నాడు సందర్శించడం జరిగింది. సింగారబొట్లపాలెం గ్రామంలో ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇంటి నుండే తడి చెత్త , పొడిచెత్త ని విడి విడి గా సేకరించాలని హరిత రాయబారులకు వివరించడం జరిగింది. తదనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రముని సందర్శించి అక్కడ తయారవుతున్న వర్మి కంపోస్ట్ ను నాడప్ పిట్స్ పరిశీలించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది.అనంతరం పొన్నలూరు గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ ను పరిశీలించి 5000 జానాభాకి చెత్త ఆటోతో పాటుగా చెత్త రిక్షాలు 4 కోనాలి అని ఆదేశించడం జరిగినది .స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛదివస్ తడి చెత్త, పొడి చెత్త ,ప్రమదాకర చెత్త గురించి వివరించి పాంప్లెట్ లు గ్రామ ప్రజలకు పంచడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ డాక్టర్ పి సుజాత, పంచాయతీ కార్యదర్శి లు గీత, నారాయణ, గ్రామ ప్రజాప్రతినిధులు రమణా రెడ్డి మండవ ప్రసాద్ హరిత రాయబారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ నారాయణ స్వామి గ్రామోత్సవం





**సిఎస్ పురం, పెన్ పవర్ జులై 18**

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో శ్రీ నారాయణస్వామి ఆరాధన మహోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ నారాయణస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, పర్యవేక్షణలో శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి మరియు శ్రీ నారాయణ స్వామి ఉత్సవమూర్తులకు పామూరు మండలం చట్టు మడుగు గ్రామంనకు చెందిన ముప్పవరపు కేశయ్య రమణమ్మ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ట్రాక్టర్ పై ప్రత్యేక అలంకరణ చేసి స్వామివారి గ్రామోత్సవాన్ని ఘనముగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధులలో డప్పు వాయిద్యాల మధ్య బాణా సంచాలతో మేళ తాళాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకులు మంకాల ప్రసాద్ శర్మ మంత్రోచ్ఛారణలతో గోత్ర నామాలతో ప్రత్యేక భక్తులకు పూజలు నిర్వహించారు గ్రామంలోని ప్రజలు స్వామి వారికి వారు పోసి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంనకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ నారాయణస్వామి నామస్మరణముతో గ్రామం అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం సందర్భంగా పోలవరపు రమణయ్య కుటుంబ సభ్యులు ఆలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు గ్రామోత్సవంలో శ్రీ నారాయణస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ , శ్రీ స్వామి వారి గ్రామోత్సవనకు దాతలు ముప్పవరపు కేశయ్య చెన్నకేశవులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

**గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో సమస్యలు పరిష్కారం.**

**అన్ని శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.**

**కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు ముత్తుముల సంజీవరెడ్డి.**





**కొమరోలు పెన్ పవర్ జూలై 18**

కొమరోలు మండల ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి సోదరులు ముత్తముల సంజీవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కొమరోలు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు .ఆ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని తనకు తెలియజేయాలని కోరారు. తాను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహాయ సహకారంతో ,కూటమి ప్రభుత్వ సహకారంతో వాటిని పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేద్దామని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు కూడా ప్రజా సమస్యల పరిష్కానికి తమకు పూర్తి సహకారం అందిస్తూ తమ వంతుగా కృషి చేయాలని ఆయన అధికారులను కోరారు. ముఖ్యంగా తాగునీరు, సాగునీరు ,పారిశుధ్యం, విద్యుత్తు, విద్య, వైద్యం, వ్యవసాయ శాఖ తదితర శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఎన్నికల ప్రచార సందర్భంగా ప్రస్తుత శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం గ్రామపంచాయతీల వారిగా కూటమి పార్టీల నేతలతో చర్చించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఆ కార్యక్రమంలో కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, ముత్యాల సుబ్బారెడ్డి, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి, పాలుగుల్ల మల్లికార్జున్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి బిన్నీ భాష ,నాయిబ్ రసూల్, కరీముల్లా, ఖాజావలి తో పాటు పలు గ్రామపంచాయతీల పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్‌ను అస్సాం జైల్లో వేస్తాం.. సీఎం స్ట్రాంగ్ వార్నింగ్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల అస్సాంలో పర్యటించిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మ దీటుగా స్పందించారు. తనను తాను రాజుగా భావిస్తున్న ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లడం ఖాయమంటూ రాహుల్ వ్యాఖ్యానించగా, కాంగ్రెస్ నేత రాహుల్ కోసం అస్సాం జైళ్లు ఎదురు చూస్తున్నాయని సీఎం కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పై అస్సాం సీఎం చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల అస్సాంలో పర్యటించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే ఆయన వ్యాఖ్యల కారణంగా ఆక్రమణదారులు రెచ్చిపోయి పోలీసులపై దాడులు చేస్తున్నారని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తాజాగా ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అగ్రనేతపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అటవీ భూమిలో ప్రజలు స్థిరపడలేరని రాహుల్ గ్రహించలేకపోతున్నారన్నారు. కబ్జాదారులకు అదే స్థలంలో పునరావాసం కల్పిస్తామని, ఇళ్లు కట్టిస్తామని రాహుల్ హామీ ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రసంగాల కారణంగా అక్రమణదారులు రెచ్చిపోయి పోలీసులపై తిరుగుబాటు చేస్తున్నారని ఆరోపించారు.

రాహుల్ ప్రసంగాలను పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. ప్రసంగాలతో హింసను ప్రేరేపించినట్లు తేలితే రాహుల్ గాంధీతోపాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేపై పోలీసులు చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ఇప్పటికే రాహుల్ గాంధీ బావ రాబర్ట్ వాద్రాపై ఈడీ కేసులు నమోదు చేసిందని, ఆయన ఆస్తులను జప్తు చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కోసం అస్సాం జైళ్లు ఎదురుచూస్తున్నాయని సీఎం హిమంత బిశ్వశర్మ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాగా, అస్సాంలోని గోల్పారా జిల్లా పరిధిలో అటవీ గార్డులు, పోలీసు సిబ్బందిపై కొందరు దాడి చేశారు. ఈ దాడిలో సుమారు 21 మంది అటవీ, పోలీసు సిబ్బంది గాయపడ్డారు. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో ఒకరు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కాంగ్రెస్ అగ్రనేత ఆ ప్రాంతంలో పర్యటించారు. బాధితులను పరామర్శించారు. ఆ సమయంలోనే ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆయన అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లడం ఖాయమంటూ హెచ్చరించారు. ఇలానే ఉంటే ప్రజలు ఆయనను కారాగారానికి పంపిస్తారని అన్నారు.

# జగన్ ప్రెస్ మీట్ లో బెదిరిస్తే బోర్ కొడుతోందంట !



**హైదరాబాద్ పెన్ పవర్:** జగన్ ట్రెడిషనల్ పొలిటీషియన్ కాదు. ఒకరి బాటలో ఆయన నడవరు. తనకు తోచిన తీరున ఆయన ముందుకు సాగుతారు. రాజకీయం అంటే గణిత శాస్త్రం అంటారు. అందులో బోలెడు ప్లస్సులు మైనస్సులు ఉంటాయి. కానీ జగన్ మాత్రం వాటిని ఏ మాత్రం పట్టించుకోరు. ఆయన తాను ఏమనుకుంటే ఆ విధంగానే ఉంటారు. అలాగే నిర్ణయాలు తీసుకుంటారు అని చెబుతారు. ఇక జగన్ అంటే ఎపుడూ కొత్త దనం అన్నది నిన్నటి కథగా మారుతోంది. అవును ఓదార్పు యాత్రలను పరామర్శ యాత్రలను భారీ పాదయాత్రలను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఏపీ రాజకీయాలకు పరిచయం చేసిన జగన్ తాను కూడా ఒక మూసలో పోతున్నారు అని అంటున్నారు. రొటీన్ రొడ్డకొట్టుడు రాజకీయాలకు జగన్ దూరం అనుకున్న వారికి ఆయన అదే పాలిటిక్స్ ని పదే పదే చేస్తూ బోరు కొట్టిస్తున్నారుట. అవును ఎవరు ఏమనుకున్నా ఇదే నిజం అంటున్నారు. జగన్ అసెంబ్లీకి పోరు, మరే వేదికను ఆయన భాగం చేసుకోరు. ఆయన మీడియాని ఇటీవల కాలంలో బాగానే పిలుస్తున్నారు. ఆ మీడియా ముందు ఆయన తాను చెప్పాల్సినది అనుకున్నది చెప్పేస్తున్నారు. అయితే మొదట్లో జగన్ ప్రెస్ మీట్లు అంటే ఉన్న ఆసక్తి కాస్తా ఇపుడు సన్నగిల్లుతోంది అని అంటున్నారు. ఎందుకంటే అక్కడ ఆయన ఇస్తున్న వార్నింగులు బెదిరింపులు మొదట్లో కొత్త కానీ ఇపుడు రొటీన్ అయిపోయాయి అని అంటున్నారు.

పడికట్టు మాటలతో జగన్ పెడుతున్న ప్రెస్ మీట్ల మీద రాజకీయంగా వైసీపీకి పెద్దగా మైలేజ్ ఏదీ రాదనే అంటున్నారు. అంతే కాదు ప్రత్యర్థి పార్టీల మీద కానీ ప్రజల మీద కానీ ఏ విధంగానూ ఒక బలమైన ఇంపాక్ట్ చూపించే అవకాశమూ లేదనే అంటున్నారు. అంతే కాదు ఆయన చెబుతున్నది ఏదీ కొత్త కాదు వింత అంతకంటే కాదు, దాంతో డైలాగులు మార్చు బాసూ అని అంటున్నారుట. ఇంతకీ జగన్ ప్రెస్ మీట్ అంటే రొటీన్ డైలాగులుగా వచ్చేవి ఏంటో చూస్తే కనుక అందరికీ విషయం అర్థం అవుతుంది.

మేమే అధికారంలోకి వచ్చేస్తాం, ఆ వెంటనే మీ అంతు చూస్తాం. ఇదీ జగన్ చెబుతున్న మాట. మేము కూడా ఏదో ఒక బుక్ ఓపెన్ చేస్తే మీ పరిస్థితి ఏమిటి ఇది మరో డైలాగ్ అని అంటున్నారు. ఇక పోలీసు డిపార్ట్మెంట్ మీద కూడా విమర్శలు చేస్తున్నారు. వారు వైసీపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని అలాంటి వాళ్ళ అంతు తేలుస్తామని జగన్ హెచ్చరిస్తున్నారు. ఇలా చెప్పిన దానినే జగన్ చెప్పుకుంటూ పోతున్నారు దాంతో బోర్ కోడుతోంది అంటున్నారు.

ఎందుకంటే ఇపుడు అంతా సోషల్ మీడియా యుగం, స్పీడ్ యుగం. అందువల్ల ఏ అంశం అయినా ఎక్కువ కాలం నడవదు, జనాలకు అది బోరింగ్ గా ఉంటుంది. ఎందుకంటే ఒక్కసారి మాట్లాడింది సోషల్ మీడియాలో నంబర్ ఆఫ్ పోస్టింగులుగా తిరుగుతూ రీ సౌండ్ చేస్తుంది. ఆ విధంగా అది వినీ వినీ విసుగెత్తిస్తుంది అని అంటున్నారు.

చూడబోతే కాలం మారింది. ఏఐ కాలం నడుస్తోంది. లేనివి ఉన్నట్లుగా ఉన్నది లేనట్లుగా చూపించే కృత్రిమ మేధ యుగంలో అంతా ఉన్నారు. ఈ టైంలో కూడా రొటీన్ డైలాగులు కొడితే ఎవరికి ఎక్కుతాయి బాసూ అని అంటున్నారు. ఒకే టాపిక్ ని పట్టుకుని ఎంతగా లాగినా జనాలు దానిని పట్టుకుని ఉండేలా కనిపించడం లేదు. వారికి అది ఓల్డ్ గానే ఉంటోంది. జగన్ గతంలో ప్రెస్ మీట్లు పెడితే బాగానే ఉంది అనేవారు. ఎందుకంటే ఆయనకి చూసేవారికీ అది అప్పట్లో కొత్తగా ఉండేది. కానీ ఇపుడు జగన్ ప్రెస్ మీట్ అంటే మాకే బోరింగ్ గా ఉంది అని వైసీపీ వాళ్ళే అంటున్నారుట.

పైగా ఔట్ డేటెడ్ ఇష్యూని జగన్ టేకప్ చేస్తున్నారు అని అంటున్నారు. మొదట్లో కూటమి ఎమ్మెల్యేలు వైసీపీ వారిని టార్గెట్ చేశారని ఆ విధంగా ఇబ్బందులు పడిన మాట వాస్తవమే అని అంటున్నారు. కానీ ఇపుడు వారి ఫోకస్ అంతా అవినీతి మీద ఉంది. వారు దానిలోనే పడి మునిగితేలుతున్నారు అని అంటున్నారు. తమకు అంది వచ్చిన అధికారంతో ఏదో ఒకటి కాంక్రీట్ గా చేసుకుని సెటిల్ కావాలని చూస్తున్నారని వైసీపీ నేతలే చెబుతున్నారు.

అంటే జగన్ చెబుతున్నట్లుగా ఆరోపిస్తున్నట్లుగా గ్రౌండ్ లెవెల్ లో అయితే బుక్కులేవీ పెద్దగా లేవు అన్న మాట. అలాటప్పుడు జగన్ టాపిక్ మార్చి అవినీతి మీద అక్రమాల మీద మాట్లాడితే అది జనాలకు కనెక్ట్ అవుతుంది అని అంటున్నారు. అంతే కాదు పోలీసుల మీద పదే పదే విమర్శలు చేయడం కూడా మంచిది కాదనే అంటున్నారు. మొత్తం మీద చూస్తే జగన్ ప్రెస్ మీట్లు బోరు బాబూ బోరు అని వైసీపీ నుంచే వస్తోంది అంటే బాస్ గట్టిగా ఆలోచించాల్సిందే అని అంటున్నారు.

# ఈడీ కోర్టులో హెచ్ సీఏ 'బంతి...' బీసీసీఐ నిధులు పరులపాలు?




**హైదరాబాద్ పెన్ పవర్:** వివాదాలు, అవినీతితో ఎప్పుడూ వార్తల్లో నిలిచే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) వ్యవహారం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తుతో మరింత ముదురుతోంది. అసోసియేషన్ లో క్విడ్ ప్రోకో జరిగినట్లు దర్యాప్తు సంస్థ తేల్చింది. సభ్యులు రూ.లక్షల్లో అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించింది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) నుంచి వచ్చిన నిధులు దుర్వినియోగం అయినట్లు స్పష్టమవుతోంది. ఏ పని అయినా టెండర్లు పిలిచి ఇవ్వాల్సి ఉండగా.. అదేమీ లేకుండా నేరుగా తమకు నచ్చినవారికి కేటాయించినట్ల ఈడీ విచారణలో బయటపడింది. దీని ద్వారా హెచ్ సీఏ సభ్యులు భారీగా లబ్ధి పొందినట్లు గుర్తించింది. ఇటీవల హెచ్ సీఏ మాజీ కోశాధికారి సురేందర్ అగర్వాల్, ఆయన భార్యను ఈడీ విచారించింది. రూ.90 లక్షలు క్విడ్ ప్రోకో జరిగినట్లు పసిగట్టింది. హెచ్ సీఏలో క్రికెట్ బంతుల్లోనే రూ.లక్షలు దుర్వినియోగం అయినట్లు కథనాలు వచ్చాయి. ఈ టెండర్లతో పాటు జిమ్ సామగ్రి, స్టేడియం కుర్చీల టెండర్లలోనూ గోల్ మాల్ జరిగిందని, వీటిని పొందేందుకు రూ.లక్షలు లంచం ఇచ్చారని వెలుగుచూసింది. సురేందర్, ఆయన భార్య పేరిట జేబీ జ్యుయెలర్స్ ఖాతాలోకి లంచం డబ్బులు చేరినట్లు ఈడీ గుర్తించింది. ఇలా బీసీసీఐ నిధులను క్రికెట్ కోసం కాకుండా సొంతానికి వాడుకున్నట్లు, మ్యాచ్ టికెట్ల విక్రయాల్లోనూ గోల్ మాల్ జరిగిందని భావిస్తోంది.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న పదేళ్లలో హెచ్ సీఏకు రూ.800 కోట్లకు పైగా నిధులు వచ్చాయనేది ఓ లెక్క. రూ.కోట్ల నిధులున్న సంఘం ఖాతాను సొంతానికి వాడుకున్నట్లు ఆరోపణలున్నాయి. టెండర్ల అవినీతిపై గతంలోనే ఫోరెన్సిక్ ఆడిట్ లో నిర్ధారణ అయింది. దీంతో హెచ్ సీఏ సభ్యులను ఈడీ విచారించింది. హెచ్ సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు... సంఘంలోకి రావడానికి

భారీగా అక్రమాలకు పాల్పడ్డారనేది ప్రధాన అభియోగం. ఈ క్రమంలో ఆయన ఏం చేశారన్నది ఈడీ తేల్చనుంది. ఐపీఎల్ మ్యాచ్ ల సందర్భంగా టెండర్లు (ఫుడ్ క్యాటరింగ్, స్టాల్స్, టికెట్ల కేటాయింపు)లోనూ తమవారికే ప్రయోజనాలు దక్కేలా చేశారనే అభియోగాలున్నాయి. హెచ్ సీఏలో నిధుల అక్రమాలపై ఈడీ 2023లోనే కేసు నమోదు చేసింది. అయితే, దీనికి అనుబంధంగా తాజా ఉదంతాలతో మరో కేసు పెట్టింది. రెండేళ్ల కిందట తెలంగాణ ఏసీబీ కేసు ఆధారంగా ఈడీ కేసు నమోదు చేసింది. అయితే, నాడు హెచ్ సీఏ మాజీ అధ్యక్షులు పలువురి ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేసింది. మాజీ కెప్టెన్, మాజీ ప్రెసిడెంట్ అజహరుద్దీన్ ను విచారించింది.

దీని అనంతరం దర్యాప్తులో క్రికెట్ వస్తువుల కొనుగోళ్లు, పనుల్లోనూ అక్రమాలు గుర్తించింది. ఇదంతా జరుగుతుండగానే జగన్మోహన్ రావు అంశం తెరపైకి వచ్చింది.

# ప్రధాన ప్రతిపక్షాన్ని మించిన రేంజ్ లో చంద్రబాబుపై షర్మిల విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి చంద్రబాబుపై టీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఓ రేంజ్ లో ఫైర్ అవుతున్నారు. ప్రధాన ప్రతిపక్షం వైసీపీని మించి షర్మిల చేస్తున్న విమర్శలు రాజకీయంగా చర్చకు దారితీస్తున్నాయి. ఏపీలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన షర్మిల.. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతికి వ్యూహంతోనే బనకచర్లను తెరపైకి తెచ్చారంటూ షర్మిల చేస్తున్న విమర్శలు కాకరేపుతున్నాయి. ప్రతిపక్షం వైసీపీకి అనుకూలమైన కాంట్రాక్టర్ల కోసమే బనకచర్ల ప్రాజెక్టును డిజైన్ చేశారని గతంలో కొందరు మేధావులు విమర్శలు గుప్పించారు. ఇక తాజాగా వారి మాటలను కోట్ చేస్తూనే వైసీపీతోపాటు సీఎం చంద్రబాబును టార్గెట్ చేశారు షర్మిల. అందరూ వద్దంటున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబుకి అంత ప్రేమెందుకో అర్థం కావట్లేదని షర్మిల మండిపడ్డారు. "ఇటు రాష్ట్ర మేధావులు వ్యతిరేకిస్తున్నారు. ఆ ప్రతిపాదన పనికిరాదని సీమ ప్రొఫెసర్లు చెబుతున్నారు. లక్ష కోట్లకు పైగా ఖర్చు తప్ప ప్రయోజనం లేదని ఇంజినీర్లు మొత్తుకుంటున్నారు. ఒక్క కాంట్రాక్టర్ కు తప్ప ఆంధ్రప్రదేశ్ కు ఏ మాత్రం ఉపయోగపడని గుదిబండ ప్రాజెక్టు కోసం రాష్ట్రాన్ని, పాలనను గాలికొదిలేసి ఢిల్లీ చుట్టూ ఎందుకు తిరుగుతున్నారు" అంటూ సీఎం చంద్రబాబును ప్రశ్నించారు షర్మిల. బనకచర్ల లింక్ ప్రతిపాదన పోలవరం అసలు ప్రాజెక్టుకే ఎసరుపెడుతుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ చెబుతున్నా, చంద్రబాబుకి ఎందుకు అర్థం కావడం లేదని ప్రశ్నించారు. "మీ సొంత ప్రయోజనాల కోసం ఏకంగా పోలవరాన్నే ముంచేద్దామని ప్లాన్ చేస్తున్నారా? అందుకే ఎత్తు తగ్గించారా? ఏ నీళ్ల కోసం బనకచర్ల లింక్ ప్రతిపాదన చేశారని గోదావరి అథారిటీ అడిగిన దానికి మీ సమాధానం ఎక్కడ ? రాయలసీమకు హక్కుగా రావాల్సిన కృష్ణా, తుంగభద్ర నీళ్ల గురించి ఆలోచన చేయకుండా, ముక్కు ఎక్కడంటే తలచుట్టూ తిప్పినట్లుగా గోదావరి నుంచి తెస్తామనడం ఎవరిని మోసం చేయడానికి?" అంటూ పలు ప్రశ్నలు లేవనెత్తారు ఏపీసీసీ చీఫ్. పెండింగ్ ప్రాజెక్టులకు సుమారు రూ.40 వేల కోట్లు వెచ్చిస్తే 50 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు, కోటి మంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిపారు. అయితేకూటమి ప్రభుతం ఈ విషయంలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. పోలవరంతో సహా జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి చేస్తే బనకచర్ల అవసరం లేదని తెలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని షర్మిల మండిపడ్డారు. ఇక బీజేపీ దత్తపుత్రుడు జగన్ మోహన్ రెడ్డి గారు పోలవరం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుందన్నారు. 5 ఏళ్లలో పోలవరంలో తట్టెడు మట్టి తీశారా ? మహానేత ఆశయ సాధకుడే అయితే పోలవరంపై ఎందుకు నిర్లక్ష్యం చేశారు ? 2022లో పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 మీటర్ల కుదించిన పాపం ఆనాటి మీ ప్రభుత్వంది కాదా ? అంచనా వ్యయం రూ.55 వేల కోట్ల నుంచి రూ.37 వేల కోట్లకు తగ్గిస్తుంటే వేడుక చూసింది మీరు కాదా ? ప్రాజెక్ట్ ఎత్తు కుదింపు పాపం ముమ్మాటికి జగనుదే. బీజేపీకి అమ్ముడుపోయారని మండిపడ్డారు.

# యూపీలో బుల్లెట్ రాజ్.. 8 ఏళ్లలో 15 వేల ఎన్‌కౌంటర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** యూపీలో బుల్లెట్ రాజ్యం నడుస్తోందన్న ప్రతిపక్షాల విమర్శలకు మరింత బలం చేకూరుస్తూ డీజీపీ రాజీవ్ కృష్ణ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో గుండా రాజ్ ను అదుపులోకి తీసుకువచ్చేందుకు 2017 నుంచి ఇప్పటివరకు సుమారు 15 వేల ఎన్‌కౌంటర్లు చేసినట్లు డీజీపీ ప్రకటించారు. ఇదులో 238 మంది రౌడీలు, గుండాలు మరణించగా, 9,467 మంది గాయపడినట్లు డీజీపీ వెల్లడించారు. దీంతో యోగి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న విపక్షానికి సరైన అస్త్రం లభించినట్లైంది. శాంతిభద్రతల అదుపు పేరిట బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. అయితే యోగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉత్తరప్రదేశ్ అత్యంత సురక్షిత రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని ప్రభుత్వం చెబుతోంది. డీజీపీ ప్రకటనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. విపక్షాల విమర్శలు ఎలా ఉన్నప్పటికి ఆటవిక సంస్కృతికి చరమ గీతం పాడేలా యోగి ప్రభుత్వం రౌడీలపై కఠిన వైఖరి అవలంభించడంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. యోగి అధికారంలోకి వచ్చాక పలువురు రౌడీలు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. మరికొందరు పేరుమోసిన రౌడీలు, రాజకీయ నేతల ముసుగు వేసుకున్న క్రిమినల్స్ ను ఏరిపారేశారని చెబుతున్నారు.

2017లో యోగి ఆదిత్యనాథ్ సీఎం అయ్యేనాటికి ఉత్తరప్రదేశ్ లో శాంతి భద్రతల సమస్య ఘోరంగా ఉండేదని చెబుతారు. ఈ పరిస్థితులను రూపుమాపేందుకు సీఎం యోగి కఠిన చర్యలు తీసుకున్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతోపాటు అదనపు బలం కోసం కొత్త నియామకాలు చేపట్టారు. రౌడీయిజం చేసే వారిని నిర్దాక్షిణ్యంగా కాల్చిపారేయమని ఆదేశించడంతో గత 8 ఏళ్లలో సుమారు 15 వేల ఎన్‌కౌంటర్లు జరిగినట్లు ప్రభుత్వ గణంకాలు చెబుతున్నాయి. 'క్రైమ్‌కు జీరో టాలరెన్స్' కోసం తరచుగా వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా క్షేత్ర స్థాయి పోలీసు అధికారులతో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేరుగా సంభాషించి, స్పష్టమైన ఆదేశాలిచ్చేవారు. దీంతో రౌడీమూకలు తోక ముడిచినట్లు చెబుతున్నారు. ప్రభుత్వ చర్యలతో మొత్తం 30,694 మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ అరెస్టు అయినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# గాలి భాను ప్రకాష్ వ్యాఖ్యలపై ఆర్కే రోజా కీలక నిర్ణయం!

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి ఆర్కే రోజాపై నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సమయంలో రోజా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా.. టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ తోపాటు జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. అవును... తనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయంపై మాజీ మంత్రి రోజా సీరియస్ గా స్పందించారు. ఇందులో భాగంగా రాష్ట్ర, జాతీయ మహిళా కమిషన్ ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ టీడీపీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఆమె.. కమిషన్ ను కోరారు. అంతకుముందు.. భాను ప్రకాశ్ ను అరెస్ట్ చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు వైసీపీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పార్టీ మహిళా నేతలకు సంబంధించిన వీడియోలను పోస్ట్ చేస్తూ టీడీపీ ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది. తాజాగా వైసీపీ స్టేట్ మహిళా విభాగం సెక్రెటరీ కొర్ల శిరీష మాట్లాడుతూ మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేని గాలి భాను ప్రకాష్ ఎమ్మెల్యే పదవికి ఏమాత్రం అర్హుడు కాదని మండిపడ్డారు.

ఇదే సమయంలో... టీడీపీ నేతలు కాలకేయుల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆమె... ఆర్కే రోజాపై నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ వ్యాఖ్యలు ఖండించారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ దిగజారుడు వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో... సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా భాను ప్రకాష్ మాట్లాడారన్న వరుదు కల్యాణి.. అతడిని టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాగా... "రూ.2,000 ఇస్తే ఏ పనైనా చేసేది.. మార్కెట్లో ఆ మాట ఉంది.. ఆమె నేడు రూ.రెండు వేల కోట్లు సంపాదించింది.. ఆమె వ్యాంప్ కు ఎక్కువ, హీరోయిన్ కు తక్కువ.. ఈ పిచ్చి దాంతో వాళ్ల పార్టీ నేతకు పిచ్చెక్కిందా.. ఆయన పిచ్చి ఈమెకెక్కిందా తెలియడం లేదు!" అంటూ టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.. వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి!

# డైనోసార్ అస్థిపంజరం రూ.223 కోట్లు..
# 24 కేజీల రాయి రూ.37 కోట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** అవును.. భూమి మీద లభించిన అత్యంత విలువైన రాయిగా దీన్ని అభివర్ణిస్తున్నారు. ఎందుకంటే కేవలం 24.5 కేజీల రాయి విలువ.. తాజాగా నిర్వహించిన వేలంలో రూ.37 కోట్ల ధర పలికింది. పన్నులతో కలిపితే దీని విలువ రూ.45.61 కోట్లుగా తేల్చారు. ఎందుకింత ధర? ఈ రాయి అంత అరుదైనదా? దీని ప్రత్యేకత ఏమిటి? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికితే.. ఈ రాయి మిగిలిన వాటికి ఎంత భిన్నమన్న విషయం అర్థమవుతుంది.అంగారక గ్రహం నుంచి పడిన రాయి కావటమే దీని విలువ అంతగా పెరగటానికి కారణమని చెప్పాలి. ఇప్పటివరకు 400 అంగారక శిలలే భూమి మీద దొరికాయి. పలు సందర్భాల్లో ఇలా పడే రాళ్లు సముద్రంలో పడతాయి. అందుకు భిన్నంగా ఈ రాయి సహారా ఎడారిలో పడటంతో దీన్ని గుర్తించగలిగారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమంటే.. ఇప్పటివరకు అంగారక గ్రహం నుంచి దూసుకొచ్చి పడిన ఈ రాయి మిగిలిన వాటి కంటే పెద్దది కావటం కూడా భారీ ధర పలికేందుకు కారణమైంది.38.1 సెంటీమీటరల పొడవు.. 24.5 కేజీల బరువున్న ఈ అరుదైన శిలకు ఎన్ డబ్ల్యూఏ 16788గా పేరు పెట్టారు. 2023 నవంబరులో ఆఫ్రికా ఖండంలోని నైగర్ దేశంలో దీన్ని పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. తోకచుక్క / గ్రహశకలం భూవాతావరణం గుండా ప్రయాణించేటప్పుడు భూమి గురుత్వాకర్షణకు లోనవుతాయి. ఈ సందర్భంగా తోకచుక్క కొనలోని చిన్నపాటి శిలలు/ గ్రహశకలంలోని చిన్న రాతి ముక్కే ఈ అరుదైన శిలగా చెప్పాలి. ఇంత డబ్బులు పోసి వేలంలో సొంతం చేసుకున్న వారెవరన్న విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఈ తరహాలో అత్యంత అరుదైన చారిత్రక వస్తువుల్ని వేలం వేశారు. ఇదే వేలంలో భారీ ధరకు మరో వస్తువును అమ్మారు. అది సెరటాసారస్ డైనోసార్ అస్థిపంజరం. కోట్ల ఏళ్ల నాటి ఈ డైనోసారస్ అస్థిపంజరానికి రూ.223 కోట్లు పలకటం గమనార్హం. ఈ అరుదైన వస్తువులకు వేలాన్ని అమెరికాలో నిర్వహించారు.

# కవితకూ షర్మిలకూ ఫండ్స్ షార్టేజ్ !




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయం అంటే డబ్బుతోనే ఉంటుంది అడుగు తీసి అడుగు పెట్టాలీ అంటే డబ్బులు ఉండాలి. అపుడే కథ నడుస్తుంది. రాజకీయం ఏ మాత్రం అయినా పండుతుంది. మీడియాలో కనిపించాలన్నా జనం నోళ్ళలో నానాలన్నా తమ వెంట ఉండే ఆ నలుగురునీ తిప్పుకోవాలన్నా అంతా డబ్బుతో ముడిపడే ఉంటుంది. మరి అన్న చాటు చెల్లెళ్ళుగా ఉంటూ రాజకీయం అనే వట వృక్షంలో ఏ కొమ్మకో రెమ్మకో అల్లుకుని చల్లగా సాగిపోయే ఇద్దరు చెల్లెమ్మలకు ఇపుడు ఎండలో పడినట్లుగా పరిస్థితి మారింది.

ఇపుడు వారు తమను తాము రుజువు చేసుకోవాలని పట్టుదలతో ఉన్నారు. సరే ఇది బాగానే ఉంది, ఆ మాత్రం పట్టుదల ఉండాలి, ఎదగాలని కోరిక కూడా ఉండాలి. కానీ రాజకీయాల్లో కొనసాగాలన్నా ఏమి చేయాలన్నా కూడా డబ్బు అతి ముఖ్యం కదా. అందుకే నిధుల కొరత ఆ ఇద్దరు చెల్లెమ్మలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది అని అంటున్నారు.ఆ ఇద్దరూ ఘనమైన రాజకీయ వారసత్వం అందిపుచ్చుకున్న వారే. తండ్రులు దిగ్గజ నేతలు అన్నలు కూడా రాజకీయ వీరులే. కానీ ఆ ఇంట పూచిన చెల్లెమ్మలకు మాత్రం రాజకీయ వారసత్వం మీద మోజు ఉన్నా అది అంత సులువుగా దఖలు పడడం లేదు. అంది పుచ్చుకోవాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా కలసిరావడం లేదు. చిటారు కొమ్మన ఉన్న మిఠాయి పొట్లాం చేతికి అందేదెపుడు అన్నదే చెల్లెళ్ళ ఆలోచన.ఇక వైఎస్సార్ తనయగా జగన్న విడిచిన బాణంగా జనాలకు పరిచయం అయిన షర్మిల తీరు చూసినా కేసీఆర్ ముద్దుల కుమార్తెగా కేటీయార్ కి చెల్లెమ్మగా అయిన కవిత వైఖరి చూసినా రాజకీయం అనేది వారికి ఏ విధంగానూ సులభంగా కనిపించడంలేదు అని అంటున్నారు. రాజకీయం చేయాలంటే చాలా ఉండాలి మరి అంటున్నారు. ముఖ్యంగా ఫండ్స్ అవసరం అని చెబుతున్నారు.ముందుగా షర్మిల ముచ్చటనే తీసుకుంటే జగనన్న చేతిలో దెబ్బ తిన్న చెల్లెమ్మగా ఉన్న షర్మిలకు జగన్ తో కయ్యం వల్ల పెద్ద ఎత్తున వచ్చే ఆస్తిని పోగొట్టుకుంది అని అంటున్నారు. తన ఆస్తి తనకు కావాలని అన్నతోనే ఆమె యుద్ధం చేస్తున్న నేపథ్యం ఉంది. దాంతో షర్మిలకు ఇపుడు నిధుల కొరత చాలా ఎక్కువగానే ఉంది అని అంటున్నారు అన్నకు ఎదురు నిలిచిన ఫలితంగా ఆమెకు ఆస్తుల విషయంలోనూ న్యాయం దక్కలేదని అంటున్నారు.ఇక కవిత విషయం తీసుకుంటే ఆమెకు తండ్రి కేసీఆర్ ఉన్నారు కాబట్టి కొంతలో కొంత అడ్వాంటేజిగా ఉందని అంటున్నారు. అయితే ఆమె చేస్తున్న రాజకీయ చేష్టలు పోతున్న పోకడలతో కేసీఆర్ విసిగిపోయారని అంటున్నారు. దాంతో బీఆర్ఎస్ లో ఏ ఒక్కరి సపోర్టు కూడా కవితకు ఈ రోజున దక్కని వైనం కళ్ళ ముందే కనిపిస్తోంది అని అంటున్నారు.

ఇంత చేసినా కేసీఆర్ కి కూతురు మీద అమితమైన ప్రేమ ఉందని అంటున్నారు. అందువల్ల ఆస్తుల విషయంలో కానీ మరో విషయంలో కానీ కేసీఆర్ అయితే అన్యాయం కవితకు చేయరనే అంటున్నారు. అయితే తన తండ్రి ప్రేమను అడ్డం పెట్టుకుని కవిత మరింతగా దూకుడు చేస్తే మాత్రం అది బీఆర్ఎస్ కి మరింతగా తలనొప్పిగా మారుతుంది అని అంటున్నారు.ఇక అన్న కేటీఆర్ విషయం తీసుకున్నా ఆయన కూడా కవితకు పెద్దగా అన్యాయం చేసే పరిస్థితి లేకపోవచ్చు అని అంటున్నారు. దానికి కారణం కేసీఅర్ ఇంకా తన కుమార్తె వైపు ఉన్నారు, మద్దతుగా కూడా ఉన్నారని అంటున్నారు. అయితే కవిత ప్రతీసారీ ఏదో ఒక విమర్శ చేస్తూ బీఆర్ ఎస్ ని ఇబ్బంది పెడుతున్నారు అని అంటున్నారు. అది డైరెక్ట్ గా కానీ ఇండైరెక్ట్ గా కానీ బీఆర్ఎస్ కే తగులుతోంది అని అంటున్నారు. ఈ విధంగా కవిత ఎంత దూకుడు చేస్తే అంతగా ఆమెకూ బీఆర్ఎస్ కి నష్టమే అని అంటున్నారు.అలా కనుక ముందు ముందు పరిణామాలు మరింతగా మారితే మాత్రం అపుడు కవితకు బీఆర్ఎస్ పూర్తిగా దూరం అవుతుంది, కేసీఆర్ సపోర్టు కూడా దక్కకుండా పోతుంది అని అంటున్నారు. అపుడు కవితకు కూడా నిధుల సమస్య ఎదురు కావచ్చు అని అంటున్నారు ఏది ఏమైనా రాజకీయాల్లో అత్యున్నత శిఖరాలు అందుకోవాలని ఇద్దరు చెల్లెమ్మలూ ఆశిస్తూ ముందుకు రావడం వారి వరకూ సబబే అయినా ఎంచుకున్న దారుల వల్ల చేస్తున్న దూకుడు వైఖరి వల్ల అనుకున్నది సాధించడం మీదనే అందరికీ సందేహాలు వస్తున్నాయి. చూడాలి మరి తెలుగు నాట ఇద్దరు చెల్లెమ్మలూ రాజకీయంగా చెల్లని కాసులు అవుతారో లేక అన్ని విధాలుగా చలాయించే స్థాయికి చేరుకుంటారో.

# భర్తతో భార్య శృంగారానికి నిరాకరిస్తే... హైకోర్టు సంచలన వ్యాఖ్యలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల కాలంలో భార్యభర్తల మధ్య విడాకులకు సంబంధించి న్యాయస్థానాలు సంచలన వ్యాఖ్యలు చేస్తూ, కీలక తీర్పులు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో విడాకుల అంశానికి సంబంధించి తాజాగా బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా... భర్తతో శృంగారానికి నిరాకరించడం క్రూరత్వంతో సమానమని స్పష్టం చేసింది!అవును... భర్తతో శృంగారానికి నిరాకరించడం, అతడికి వివాహేతర సంబంధాలున్నాయని అనుమానించడం క్రూరత్వంతో సమానమని తాజాగా బాంబే ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. విడాకులు పొందేందుకు వీటిని కారణాలుగా పేర్కొనవచ్చని తెలిపింది. కుటుంబ న్యాయస్థానం మంజూరు చేసిన విడాకులను సవాలు చేస్తూ ఓ మహిళ వేసిన పిటిషన్ ను తోసిపుచ్చింది.

వివరాల్లోకి వెళ్తే... 2013లో వివాహం చేసుకున్న ఓ జంట.. ఆ ఏడాది తర్వాతి నుంచి విడివిడిగా ఉంటోంది. ఈ సమయంలో... శృంగారానికి నిరాకరించడంతోపాటు వివాహేతర సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తూ తనను వేధిస్తోందని భర్త ఆరోపించాడు. ఇదే సమయంలో.. కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగుల ముందు ఇబ్బంది పెడుతూ వేదనకు గురి చేస్తోందని అన్నాడు.

ఈ నేపథ్యంలో తనకు విడాకులు మంజూరు చేయాలని కోరుతూ 2015లో పుణెలోని ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. దీనిపై విచారణ జరిపిన పూణె ఫ్యామిలీ కోర్టు.. విడాకులకు అనుమతించింది. దీంతో... ఈ తీర్పును సవాలు చేస్తూ ఆ మహిళ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. ఈ సందర్భంగా... తనకు నెలకు రూ.లక్ష భరణం చెల్లించాలని విజ్ఞప్తి చేసింది.

ఇదే సమయంలో... అత్తమామలు మాత్రమే తనను వేధించారని.. భర్తపై తనకు ప్రేమ ఉందని, విడిపోవాలని తాను కోరుకోవడం లేదని పిటిషన్ లో పేర్కొంది. ఈ పిటిషన్ ను బాంబే ఉన్నత న్యాయస్థానంలో జస్టిస్ రేవతి మోహితే, జస్టిస్ నీలా గోఖలేల ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది.

ఇందులో భాగంగా... అతడి స్నేహితులు, తోటి ఉద్యోగులు ముందు ఆమె ప్రవర్తించిన తీరు దారుణంగా ఉందని భావించాల్సి వస్తుందని తెలిపింది. ఇదే సమయంలో.. దివ్యాంగురాలైన భర్త సోదరి, ఆయన కుటుంబీకుల పట్ల ఆమె ప్రవర్తన కూడా అతడి బాధకు కారణాలుగా అభిప్రాయపడింది. ఆ మహిళ పిటిషన్ ను తోసిపుచ్చింది.

# 'స్టార్ లింక్' ఛార్జీల మోత.. ఇండియాలో వాడుతారా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియాలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు రూపురేఖలు మారబోతున్నాయి. ఎలాన్ మస్క్‌కి చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ అందిస్తున్న 'స్టార్ లింక్' సేవలు త్వరలో భారత్‌లో లభించనున్నాయి. ఇటీవలే భారత ప్రభుత్వానికి చెందిన ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ నుంచి ఈ ప్రాజెక్టుకు అనుమతి లభించింది. ఈ ఏడాది చివర్లో లేదా 2026 ప్రారంభంలో ఈ సేవలు వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలు భారతదేశంలో ఇంటర్నెట్ లభ్యతను గణనీయంగా పెంచుతాయి అనడంలో సందేహం లేదు.




### స్టార్‌లింక్ అంటే ఏంటి?

స్టార్‌లింక్ అనేది స్పేస్‌ఎక్స్ అభివృద్ధి చేసిన శాటిలైట్ ఇంటర్నెట్ టెక్నాలజీ. పైన ఆకాశంలో తేలియాడుతున్న వందల శాటిలైట్ల ద్వారా భూమిపైని వినియోగదారులకు ఇంటర్నెట్ అందించడమే దీని లక్ష్యం. ఇది ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, , కనెక్టివిటీ లేని చోట్లకు అద్భుతమైన పరిష్కారం అవుతుంది. ప్రస్తుతం భూమిపై ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు చేరుకోలేని ప్రదేశాలకు ఇది ఒక విప్లవాత్మక మార్పును తీసుకురాగలదు.

### ఎంత ఖర్చు అవుతుంది?

స్టార్‌లింక్ సేవలు భారత మార్కెట్లోకి వస్తున్నప్పటికీ, అందరికీ అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్నకు సమాధానం కొంత క్లిష్టమే. ప్రారంభ ధరలు చాలా మందిని ఆలోచింపజేసేవిగా ఉన్నాయి. స్టార్‌లింక్ కిట్ ధర: ?33,000 దీంతో శాటిలైట్ డిష్, రౌటర్, పవర్ సప్లై వస్తాయి. నెలసరి ప్లాన్: ?3,000 నుంచి ?4,200 వరకు ఉంటుంది. ఇన్‌స్టాలేషన్ ఖర్చు అదనంగా ఉండే అవకాశం ఉంది.

ఈ ధరలు చూసి చాలామంది నిరుత్సాహపడే అవకాశం ఉంది. ప్రస్తుతం దేశీయ టెలికాం సంస్థలు అందిస్తున్న ఫైబర్ ఇంటర్నెట్ ప్లాన్లతో పోల్చితే, ఇది చాలా ఖరీదైనదే. ఉదాహరణకు, భారతీయ నగరాల్లో నెలకు ?500 - ?1000 లోపే అధిక వేగంతో కూడిన ఫైబర్ ఇంటర్నెట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. స్టార్‌లింక్ ధరలు వాటికంటే ఐదు నుంచి ఆరు రెట్లు ఎక్కువ.

### ఎవరికీ ఉపయోగపడుతుంది?

ధరలు అధికంగా ఉన్నప్పటికీ, స్టార్‌లింక్ సేవలు ప్రధానంగా దూర ప్రాంతాల్లో, మారుమూల ప్రదేశాల్లో, కనెక్టివిటీ లేని ప్రాంతాల్లో అమూల్యంగా మారతాయి. ఇది ప్రధానంగా అటవీ, పర్వత ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ఎక్కడైతే సాధారణ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు లేవో అక్కడ ఉపయోగపడుతుంది. ఆర్మీ క్యాంపులు, రిమోట్ రీసెర్చ్ సెంటర్లు, మైనింగ్ ప్రదేశాలు వంటి వ్యూహాత్మక ప్రదేశాలకు చేరువ అవుతుంది. అంబులెన్స్‌లు, మిలిటరీ వాహనాలు, విపత్తు నిర్వహణ బృందాలు వంటి అత్యవసర సేవలకు అందించగలదు. కేంద్రీకృతంగా ఉండని గ్రామీణ స్కూల్స్, హెల్త్ కేర్ సెంటర్లు, ఇక్కడ విద్య , వైద్య సేవలను డిజిటల్‌గా అందించడానికి... సముద్రంలో ప్రయాణించే నౌకలు, లేదా ఎక్కడైతే స్థిరమైన ఇంటర్నెట్ అవసరమో అక్కడ స్టార్ లింక్ ఉపయోగపడుతుంది..

ఈ వర్గాలకు, అధిక ధర ఒక సమస్య కాకపోవచ్చు, ఎందుకంటే వారికి ఇంటర్నెట్ లభ్యత అనేది ఒక ప్రాథమిక అవసరం, ఇది వారి కార్యకలాపాలకు కీలకమైనది.

### స్పీడ్ - లాటెన్సీ ఎలా ఉంటాయి?

స్టార్‌లింక్ సాధారణంగా 50 Mbps నుంచి 250 Mbps వరకు స్పీడ్‌ను అందించగలదు. లాటెన్సీ పింగ్ సుమారు 20ms నుంచి 50ms మధ్య ఉంటుంది. ఇది వీడియో కాల్స్, ఆన్‌లైన్ గేమింగ్, అధిక డేటా అవసరమయ్యే అప్లికేషన్‌లకు సరిపోతుంది. మారుమూల ప్రాంతాల్లో ఈ స్పీడ్ చాలా అద్భుతంగా ఉంటుంది, ఎందుకంటే వారికి ప్రత్యామ్నాయంగా తక్కువ వేగంతో కూడిన, నమ్మశక్యం కాని ఇంటర్నెట్ మాత్రమే అందుబాటులో ఉండవచ్చు.

స్టార్‌లింక్ సేవలు భారతదేశంలో ఒక కొత్త ఇంటర్నెట్ యుగానికి నాంది పలకబోతున్నాయి. ధరలు అధికంగా ఉన్నప్పటికీ, కనెక్టివిటీ లేని ప్రాంతాలకు ఇది ఒక గొప్ప పరిష్కారం. పట్టణ ప్రాంతాల్లోని సామాన్య వినియోగదారులకు ఇది తక్షణ ఆకర్షణ కాకపోవచ్చు. అయితే, దీర్ఘకాలంలో, డిమాండ్ పెరిగి, ఉత్పత్తి వ్యయాలు తగ్గినట్లయితే, స్టార్‌లింక్ తన ధరలను తగ్గించే అవకాశం ఉంది. అప్పుడు, ఇది మరింత విస్తృతంగా ఉపయోగపడుతుంది.

# F-35 జెట్ తో తిరువనంతపురం విమానాశ్రయానికి ఊహించని ఆదాయం.. క్రేజ్

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇటీవల ఒక అరుదైన , ఆసక్తికరమైన సంఘటనకు వేదికైంది. బ్రిటన్‌కు చెందిన అత్యాధునిక %ఫీ-35దీ% ఫైటర్ జెట్, సాంకేతిక లోపం కారణంగా జూన్ 14న ఇక్కడ అత్యవసర ల్యాండింగ్ చేసింది. గత నెల రోజులుగా ఈ యుద్ధవిమానం తిరువనంతపురం విమానాశ్రయంలోనే నిలిపివేయబడి ఉంది. దీని ద్వారా విమానాశ్రయానికి గణనీయమైన పార్కింగ్ రుసుములు వస్తున్నాయి. ఇది కేవలం ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో భారత విమానాశ్రయాల సామర్థ్యాన్ని చాటిచెప్పే అవకాశంగా విశ్లేషకులు భావిస్తున్నారు.



### F-35B: ఒక సాంకేతిక అద్భుతం

దాదాపు $110 మిలియన్లు (రూ. 920 కోట్లు) ఖరీదు చేసే F-35B ప్రపంచంలోనే అత్యంత ఆధునిక యుద్ధ విమానాలలో ఒకటి. దీని ప్రత్యేకత షార్ట్ టేకాఫ్, వెర్టికల్ ల్యాడింగ్ సాంకేతికత కలిగి ఉంది.. ఇది తక్కువ ప్రదేశంలోనే టేకాఫ్ , ల్యాండింగ్ చేయగలదు, దీనిని చిన్న డెక్‌లు, అటవీ ప్రాంతాలు.. నౌకల వంటి ప్రదేశాలలో ఉపయోగించడానికి వీలు కల్పిస్తుంది. అలాంటి అత్యాధునిక జెట్ తిరువనంతపురం విమానాశ్రయంలో నిలిచిపోవడం ఆశ్చర్యం కలిగించింది.

### పార్కింగ్ రుసుముల లెక్క

నివేదికల ప్రకారం, ఇండియన్ డిఫెన్స్ రీసెర్చ్ వింగ్ (IDWR) ఆధారంగా ఈ జెట్‌కు ప్రతిరోజూ రూ. 26,261 చొప్పున పార్కింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంది. జూన్ 14 నుండి జూలై 17 వరకు 33 రోజులకు, మొత్తం రుసుము దాదాపు రూ. 8.6 లక్షలకు చేరినట్లు అంచనా. ఈ ఊహించని ఆదాయం తిరువనంతపురం విమానాశ్రయానికి ఆర్థికంగా కొంత ఊరటనిచ్చింది.

### మరమ్మత్తుల సవాళ్లు

సాధారణంగా సాంకేతిక సమస్యలున్న విమానాలు త్వరగా మరమ్మతు చేయబడి తిరిగి వెళ్తాయి. అయితే ఈ %ఫీ-35దీ% విషయంలో హైడ్రాలిక్ లోపం బయటపడటంతో సమస్య మరింత జటిలమైంది. జూలై 6న బ్రిటన్ రాయల్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన 24 మంది బృందం, ఇందులో 14 మంది సాంకేతిక నిపుణులు, 10 మంది సిబ్బంది వచ్చి తిరువనంతపురం చేరుకుని విమాన పరిస్థితిని పరిశీలించింది. ఈ జెట్‌ను అక్కడే మరమ్మతు చేయాలో లేక విడదీసి బ్రిటన్‌కు పంపించాలో నిర్ణయించడానికి వారు ప్రయత్నిస్తున్నారు. రాయల్ నేవీకి చెందిన చిన్న బృందం లోపాన్ని సరిచేయడానికి ప్రయత్నించినప్పటికీ విఫలమయ్యారు.

### భవిష్యత్ ప్రణాళికలు

అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఈ వారం చివరికి జెట్ తిరిగి బ్రిటన్‌కు వెళ్లే అవకాశం ఉంది. అవసరమైతే దీన్ని విడదీసి C-17 గ్లోబ్‌మాస్టర్ వంటి పెద్ద విమానం ద్వారా తరలించే అవకాశం కూడా ఉంది. ఈ మొత్తం ప్రక్రియలో భారత వైమానిక దళం బ్రిటీష్ బృందానికి అవసరమైన సహాయాన్ని అందించింది. ఇది రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని కూడా సూచిస్తుంది.

### అంతర్జాతీయంగా భారత విమానాశ్రయాల ప్రతిష్ట

ఈ సంఘటన తిరువనంతపురం విమానాశ్రయానికి కేవలం ఆదాయాన్ని మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో దాని సామర్థ్యాన్ని కూడా చాటిచెప్పింది. అత్యాధునిక యుద్ధ విమానానికి అత్యవసర ల్యాండింగ్ సౌకర్యాన్ని కల్పించడం, దాని భద్రతకు భరోసా ఇవ్వడం , అవసరమైన సేవలను అందించడం ద్వారా భారత విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలను కలిగి ఉన్నాయని రుజువైంది. ఇది భవిష్యత్తులో ఇలాంటి అంతర్జాతీయ సహకారాలకు మార్గం సుగమం చేయగలదు.

మొత్తం మీద యూకే F-35 జెట్ తిరువనంతపురం విమానాశ్రయంలో నిలిచిపోవడం ఒక అసాధారణ సంఘటన. ఇది విమానాశ్రయానికి కొంత ఆర్థిక లబ్ధిని చేకూర్చడమే కాకుండా, భారతదేశం యొక్క విమానయాన మౌలిక సదుపాయాలు.. దాని అంతర్జాతీయ భాగస్వామ్యాల సామర్థ్యాన్ని ప్రపంచానికి ప్రదర్శించింది.

బంగారు గుడ్లు పెట్టే బాతుగా ఐపీఎల్.. 2023-24లో

# బీసీసీఐకి రూ. 9,741 కోట్ల ఆదాయం!

- బీసీసీఐ ఆదాయంలో ఐపీఎల్‌దే అధిక వాటా
- బోర్డులో వందశాతం భాగమైన ఐపీఎల్
- నిరంతరం పెరుగుతున్న మీడియా హక్కుల విలువ
- దేశవాళీ ట్రోఫీలను కూడా వాణిజ్యీకరిస్తే మరింత ఆదాయం




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 9,741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఒక్కటే రూ. 5,761 కోట్లతో సుమారు 59 శాతం వాటా కలిగి ఉండటం గమనార్హం. ఈ ఆదాయం ఐపీఎల్‌ను బీసీసీఐకి ప్రధాన ఆర్థిక వనరుగా నిలిపింది. ఐపీఎల్ ఒక వార్షిక ఫ్రాంచైజీ ఆధారిత టీ20 టోర్నమెంట్. 2007లో ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో పది జట్లు పోటీపడతాయి. 'ది హిందూ బిజినెస్ లైన్'లోని రెడిఫ్యూషన్ రిపోర్ట్ ప్రకారం బీసీసీఐ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 9,741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించగా, ఇందులో ఐపీఎల్ రూ. 5,761 కోట్లను సమకూర్చింది. "2007లో బీసీసీఐ ఒక బంగారు గుడ్లు పెట్టే బాతును కనుగొంది.. అదే ఐపీఎల్. ఇది ఇప్పుడు బీసీసీఐలో 100 శాతం భాగం. ఈ టోర్నమెంట్ అత్యుత్తమమైనది. మీడియా హక్కులు నిరంతరం పెరుగుతున్నాయి. ఐపీఎల్ రంజీ ట్రోఫీ స్థాయి ఆటగాళ్లకు కూడా అదే అవకాశాన్ని అందిస్తోంది. ఐపీఎల్ తన వృద్ధితో పాటు లాభాలను కూడా ఆర్జిస్తోంది"అని వ్యాపార వ్యూహకర్త, స్వతంత్ర డైరెక్టర్ లాయిడ్ మథియాస్ ఈ ప్రచురణలో పేర్కొన్నారు.

కాగా, ఐపీఎల్ కాని మీడియా హక్కుల విక్రయం నుంచి, అంతర్జాతీయ టోర్నమెంట్ల బ్రాడ్‌కాస్టింగ్ హక్కులు సహా బీసీసీఐకి రూ. 361 కోట్లు వచ్చాయి. రెడిఫ్యూషన్ చీఫ్ సందీప్ గోయల్ ప్రకారం బీసీసీఐ ఇంకా తన పూర్తి ఆదాయ సామర్థ్యాన్ని సాధించలేదు. ఎందుకంటే రంజీ ట్రోఫీ భారత్‌లోని అత్యుత్తమ దేశీయ రెడ్ బాల్ టోర్నమెంట్. దీంతోపాటు దేశీయ పోటీలను వాణిజ్యీకరించడానికి అపారమైన సామర్థ్యం ఉంది. "బీసీసీఐకి రంజీ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, లేదా సీకే నాయుడు ట్రోఫీ వంటి సంప్రదాయ ఫార్మాట్‌లను వాణిజ్యీకరించి, ఐపీఎల్ యేతర ఆదాయాలను పెంచే అపారమైన సామర్థ్యం ఉంది" అని గోయల్ వివరించారు.

# నా జెర్సీ మీద పడ్డావేంటి గురు.. మరోసారి కోహ్లీ 18 నెంబర్ ధరించిన వైభవ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ టీమిండియా స్టార్ బ్యాటర్ కోహ్లీ జెర్సీపై తెగ ఆసక్తి చూపిస్తున్నాడు. ఫార్మాట్ ఏదైనా కోహ్లీ జెర్సీ వేసుకొని సందడి చేస్తున్నాడు. ఇంగ్లాండ్ తో జరిగిన అండర్- 19 మ్యాచ్ లో తొలిసారి కోహ్లీ 18 నెంబర్ జెర్సీ వేసుకున్న వైభవ్.. తాజాగా ఇంగ్లండ్ తో అండర్%-%19 తొలి యూత్ టెస్టులోనూ 18 నెంబర్ జెర్సీ ధరించడం విశేషం. ఈ రెండు మ్యాచ్ ల్లో వైభవ్.. కోహ్లీ జెర్సీ వేసుకోవడం ఆసక్తికరంగా మారింది. కోహ్లీ మీద ఇష్టంతోనే ఈ బీహార్ 14 ఏళ్ళ కుర్రాడు ఇలా ప్రతిసారి 18 జెర్సీలో కనిపిస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. వైభవ్ సూర్యవంశీ '18' నెంబర్ వేసుకోవడంపై భిన్న అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. కోహ్లీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాడని కొందరు కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం తమ ఫేవరేట్ క్రికెటర్ జెర్సీ ఎవరూ వేసుకోవడానికి వీలు లేదని నిరాశ వ్యక్తం చేస్తున్నారు. విరాట్ కోహ్లీ ఇటీవలే టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, అతని జెర్సీని ఎవరు వేసుకోవడానికి వీలు లేదని బీసీసీఐని నెటిజన్స్ డిమాండ్ చేశారు. కొంతమంది ఎమోషనల్ కాగా.. మరికొందరు ఆగ్రహానికి గురయ్యారు. అభిమానులకు జెర్సీ నంబర్ 18 ఒక ఎమోషన్. అది వేరే వారు ధరిస్తే జీర్ణించుకోలేరు. ఇంగ్లాండ్ తో అండర్- 19 మ్యాచ్ లో భాగంగా తొలి వన్డేలో కోహ్లీ జెర్సీ ధరించి సూర్యవంశీ దుమ్మురేపాడు. ఆడింది 18 బంతులే అయినా 48 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ఈ 14 ఏళ్ళ కుర్రాడి ఇన్నింగ్స్ లో 3 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. ఇటీవలే ముగిసిన టెస్ట్ మ్యాచ్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ లో వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. మరోవైపు సూర్యవంశీ ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కు సిద్ధమవుతున్నాడు. మరి వైభవ్ సూర్యవంశీ 18 నెంబర్ జెర్సీని ఇప్పటివరకు కొనసాగిస్తాడో చూడాలి.

# టీ20 ఫార్మాట్‌లో ఒక్కడే 13 వేల పరుగులు.. అరుదైన లిస్ట్‌లో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ టీ20 ఫార్మాట్ లో తన విధ్వంసాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం ఈ ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ వైటాలిటీ టీ20 బ్లాస్ట్ లీగ్ లో లాంక్షైర్ తరపున ఆడుతున్నాడు. ఈ లీగ్ లో అద్భుత ఫామ్ లో ఉన్న బట్లర్ ఒక మైలురాయిని చేరుకున్నాడు. టీ20 క్రికెట్ లో 13000 పరుగులు పూర్తి చేసిన అరుదైన లిస్ట్ లో చేరిపోయాడు. ఇప్పటివరకు 13 వేల క్లబ్ లో ఆరుగురు ఉండగా.. తాజాగా బట్లర్ ఈ మైల్ స్టోన్ చేరుకొని ఏడో ప్లేయర్ గా అవతరించాడు. గురువారం (జూలై 17) యార్క్‌షైర్‌తో జరిగిన వైటాలిటీ టీ20 బ్లాస్ట్ మ్యాచ్‌లో భాగంగా బట్లర్ ఈ ఘనతను అందుకున్నాడు. మాజీ ఇంగ్లాండ్ ఓపెనర్ ఓపెనర్ (13814) అలెక్స్ హేల్స్ తర్వాత ఈ మైలురాయిని చేరుకున్న రెండో ఆటగాడిగా బట్లర్ నిలిచాడు. ఓవరాల్ గా ఓవరాల్ గా ఈ లిస్ట్ లో వెస్టిండీస్ సిక్సులు వీరుడు క్రిస్ గేల్ (14,562) అగ్ర స్థానంలో ఉన్నాడు. కీరన్ పొలార్డ్ (13854), అలెక్స్ హేల్స్ (13,704), షోయబ్ మాలిక్ (13,571) వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు. విరాట్ కోహ్లీ టీ20 ఫార్మాట్ లో 397 ఇన్నింగ్స్ ల్లో 13,543 పరుగులు చేసి ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం టీ20 క్రికెట్‌లో 13000ం పరుగులు చేసిన ఏకైక యాక్టివ్ క్రికెటర్ బట్లర్. 34 ఏళ్ల బట్లర్ ఈ ఏడాది తొమ్మిది యాభైకి పైగా స్కోర్లు సాధించాడు. ఇటీవలే ఐపీఎల్ లో అదరగొట్టి.. ప్రస్తుతం జరుగుతోన్న వైటాలిటీ టీ20 బ్లాస్ట్ లోనూ సత్తా చాటుతున్నాడు. బట్లర్ బ్యాటింగ్ తో యార్క్‌షైర్‌తో జరిగిన మ్యాచ్ లో లాంక్షైర్ 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన లాంక్షైర్, బట్లర్ హాఫ్ సెంచరీతో నిర్ణీత 20 ఓవర్లలో 174 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో యార్క్‌షైర్ 153 పరుగులకే పరిమితమైంది.

# అప్పుడే ఆ భామలిద్దరి మధ్య కుమ్ములాట!



మినిమల్ ర్యాప్‌లో రుహానీ శర్మ తాజా ఫోటో వైరల్‌గా మారింది







బోల్డ్ ఇన్ బ్లూమ్: జియా శంకర్ యొక్క ట్రాపికల్ చిక్ మూమెంట్

ఒకరి అవకాశాలు మరొకరు తన్నుకుపోవడం సహజం. హీరోయిన్ల మధ్య ఈ పోటీ కనిపిస్తుంటుంది. ఆ పోటీ ఇద్దరి మధ్య వేడి వాతావరణానికి దారి తీస్తుంటుంది. హీరోయిన్ల మధ్య ఈ వైరం అన్నది ప్రకృతి ధర్మం లాంటింది. అవకాశాల కోసం విరోధులైన నటీమణులు ఎంతో మంది ఉన్నారు. అప్పటి వరకూ స్నేహితులుగా కొనసాగిన వారు? ఛాన్సుల దగ్గరకొచ్చే సరికి పోటీ వాతావరణం వస్తే నువ్వెంత అంటే నువ్వెంత అనుకునే పరిస్థితి తలెత్తుతుంది. తాజాగా అస్సాం-కేరళ బ్యూటీ మధ్య ఇలాంటి వివాదమే మొదలైనట్లు కనిపిస్తుంది. 'డ్రాగన్' సినిమాతో అస్సాం బ్యూటీ కయాదు లోహర్ తెలుగింట ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. 'డ్రాగన్' హిట్ తో నటిగా బిజీ అయింది. ఒక్కసారిగా నాలుగు సినిమాలకు సైన్ చేసింది. అందులో మూడు తమిళ సినిమాలు కాగా, ఒక మలయాళ చిత్రం. తెలుగులో కూడా అమ్మడికి మంచి అవ కాశాలు వస్తున్నాయి. స్టార్ హీరోలతోనే ఛాన్సులందుకుంటుంది. కయాదు కంటే కాస్త సీనియర్ మమితా బైజు. ఇంత వరకూ ఒక్క తెలుగు సినిమా కూడా చేయలేదు. కానీ అమ్మడికి యువతలో మంచి ఫాలోయింగ్ ఉంది. కయాదు హాట్ బ్యూటీగా ఫేమస్ అయితే? మమితా క్యూట్ బ్యూటీగా వెలుగులోకి వచ్చింది. ఇద్దరికి తెలుగులో మంచి ఫాలోయింగ్ ఉంది. ఈనేపథ్యంలో భామా మణులిద్దరి మధ్య అవకాశాల కోసం పోటీ మొదలైనట్లు కనిపిస్తుంది.

కయాదు లోహర్ కు వచ్చిన అవకాశాలన్నింటిని మమితా బైజ్ లాగేసుకుంటుం దని కోలీవుడ్ లో వార్తలొస్తున్నాయి. శింబు హీరోగా నటించనున్న ఓ చిత్రంలో అవకాశం ముందుగా కయాదు లోహర్ కు వచ్చిందిట.

కానీ చివరి నిమిషంలో ఆ ఛాన్స్ మమితానే వరించిందిట. అలాగే ధనుష్ తో మరో సినిమా విషయంలో కూడా కయాదు కు ఇలాంటి పరిస్థితే ఎదురైందని సమాచారం. ఈ రెండు కూడా కయాదు చేతి వరకూ వచ్చిన అవకాశాలేనట. సైన్ చేయడం ఒక్కటే బ్యాలెన్స్ అనుకుంటోన్న సమయంలో మమితా బైజు లాగేసుకున్నట్లు వినిపిస్తుంది. దీంతో మమితాపై కయాదు రుసరుసలాడుతోందని కోలీవుడ్ లో ప్రచారం జరుగుతోంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com